www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

## గంజాయి రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ సహకరించాలి



3

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 34 | మంగళవారం | 17 - 06 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

### ప్రధాని మోదీకి


## అరుదైన గౌరవం



– సైప్రస్‌లో ప్రధాని మోదీ రెండో రోజు పర్యటన

తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: ప్రధాని మోదీ సైప్రస్ పర్యటన బిజీబిజీగా కొనసాగుతోంది. మోదీ ఎక్కడికి వెళ్లినా ఘనస్వాగతం లభిస్తోంది. మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రస్తుతం ప్రధాని సైప్రస్ లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా మోదీకి అరుదైన గౌరవ ం లభించింది. ఆ దేశ 2 లో..

- జనగణన గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన కేంద్ర హోంశాఖ
- జనగణనతోపాటే కులగణన చేయనున్న కేంద్రం
- డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర హోంశాఖ వెల్లడి.




# జన గణనకు గెజిట్ నోటిఫికేషన్

ఎంతోకాలంగా వాయిదాపడుతూ వస్తున్న జనగణన ప్రక్రియ వచ్చే ఏడాది ప్రారంభం కానున్నది. దేశంలో 15 ఏండ్ల తర్వాత చేపడుతున్న ఈ జనగణనకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సోమవారం విడుదల చేసింది.

తొలిఅడుగు, ప్రధాన ప్రతినిధి : దేశంలో 16 ఏళ్ల తర్వాత చేపట్టనున్న జనగణనపై కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈసారి జనగణనతో పాటే కులగణన కూడా కేంద్రం చేపట్టనుంది. దేశ 16వ జన గణనను 2027 ఫిబ్రవరిలో చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు నోటిఫికేషన్ జారీ చేసింది.మొత్తం రెండు దశల్లో జరగనున్న జనగణన 2027 మార్చి 1 నాటికి పూర్తి అవుతుందని నోటిఫికేషన్‌లో పేర్కొంది. జనగణనతో పాటు కుల గణననూ కూడా అదే సమయానికి పూర్తి చేయనుంది. ఇందుకోసం 2027 మార్చి 1ని రెఫరెన్స్ తేదీగా నిర్ణయించింది. అంటే ముందు రోజైన ఫిబ్రవరి 28వ తేదీ రాత్రి 12 గంటల కల్లా జన గణన పూర్తి కానుంది. అంతకుముందే 2026 ఏప్రిల్‌లోనే తొలి విడత హౌస్ లిస్టింగ్ ప్రారంభం కానుంది. మంచు ప్రభావిత ప్రాంతాలైన లద్దాఖ్, జమ్ము కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో 2లో..

### హరీశ్ రావుకు

## అస్వస్థత



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. జ్వరం రావడంతో ఆయన్ను సికింద్రా బాద్‌లోని సన్ షైన్ హాస్పిటల్‌కు తరలించారు. ఈ వార్త పార్టీ శ్రేణుల్లో ఆందోళన కలిగించింది. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, సోమవారం సాయంత్రం తెలంగా ణ భవన్‌లోనే హరీశ్ రావు స్వల్ప అస్వస్థతకు లోనయ్యారు. ఇదే సమయంలో, ఫార్ములా ఈ రేసింగ్ కేసు విచారణ నిమిత్తం ఏసీబీ అధికారుల ఎదుట హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, విచారణ అనంతరం హరీశ్ రావుతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. అయితే, అప్పటికే హరీశ్ రావు జ్వరంతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. మీడియా సమావేశంలో ఎక్కువసేపు నిలబడటం వల్ల ఆయన ఆరోగ్యం మరింత క్షీణించిందని సమాచారం. పరిస్థితి గమనించిన కేటీఆర్, మీడియా సమావేశాన్ని మధ్యలోనే ముగించి, హరీశ్ రావును ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు.



### జైలుకు వెళ్లాలని

## కేటీఆర్‌కు ఆరాటం

తొలిఅడుగు, హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్‌పై మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కేటీఆర్ జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. వీలైనంత త్వరగా జైలుకు పంపించా లని సీఎం రేవంత్ రెడ్డిని రెచ్చగొడుతున్నారని అన్నా రు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉందని తెలిపారు. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకు న్నారని.. 2లో..


### రైతు భరోసా నిధులు

## విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి!

రైతులకు వర్షకాలంలో పెట్టుబడి సాయం కింద అందించే రైతు భరోసా నిధులు విడుదల



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం రైతులకు గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్రంలోని రైతులకు వర్షకాలంలో పెట్టుబడి సాయం కింద అందించే రైతు భరోసా నిధులను విడుదల చేసింది. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలలో రైతు భరోసా ఒకటి. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకం రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయం కింద ఏడాదికి రూ.12వేలు రెండు విడతలుగా అందజేస్తుంది. ఒక్కో విడతో రూ.6వేల చొప్పున ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేస్తుంది. ఈ క్రమంలోనే వర్షాకాలం సాగుకు సంబంధించి రైతులకు అందించాల్సిన పెట్టబడి సాయాన్ని సోమవారం తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ వర్సిటీలో జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ఆన్‌లైన్‌లో బటన్ నొక్కి రెండు ఎకరాల వరకు భూమి ఉన్న రైతుల బ్యాంకు ఖాతాల్లో 2లో..



### మున్సిపల్ అధికారులపై

## హైకోర్టు తీవ్ర ఆగ్రహం

తొలిఅడుగు, హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాల విషయంలో మున్సిపల్ అధికారుల వైఖరిపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. భవన నిర్మాణాలు పూర్తయ్యేంత వరకు అధికారులు ఏం చేస్తున్నారని, ఆ సమయంలో కళ్లు మూసుకుని వ్యవహరిస్తారా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. సోమవారం, శేరిలింగంపల్లి, గుట్టల బేగంపేట ప్రాంతానికి చెందిన ఒక భవన నిర్మాణదారుడు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది "కోర్టు ఏదైనా ఆదేశాలు జారీ చేసిన తర్వాత మీరు స్పీకింగ్ ఆర్డర్ 2లో..

## భారత్ కొత్త వ్యూహం

- జమ్మూకశ్మీర్ నుంచి 113 కి.మీ.ల భారీ కాలువ సాధ్యాసాధ్యాలపై అధ్యయనం
- సింధు నీళ్లు పాక్‌కు వెళ్లకుండా.. ఉత్తరాది రాష్ట్రాలకు సాగునీరు
- మూడేళ్లలో రాజస్థాన్‌కు నీరందిస్తామని కేంద్రమంత్రి అమిత్ షా వెల్లడి



తొలిఅడుగు, న్యూఢిల్లీ : సింధు జలాలను పూర్తిస్థాయిలో వినియోగించుకునే దిశగా భారత ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. జమ్మూకశ్మీర్‌లోని అదనపు జలాలను పంజాబ్, హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాలకు తరలించేందుకు 113 కిలోమీటర్ల పొడవైన కాలువను నిర్మించాలని యోచిస్తోంది. ఈ ప్రాజెక్టు సాధ్యాసాధ్యాల అధ్యయనాన్ని ప్రారంభించింది. తూర్పు నదులైన రావి, బియా స్, సట్లెజ్ నదుల పూర్తి 2 లో..



### 27 కోట్ల మంది చిన్నారులు

## బడికి దూరం!

తొలిఅడుగు, న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా పాఠశాల విద్యకు దూరంగా ఉంటున్న పిల్లల సంఖ్య ఆందోళనకర స్థాయిలో 27.2 కోట్లకు చేరిందని ఐక్యరాజ్యసమితి విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ (యునెస్కో)కు చెందిన గ్లోబల్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ బృందం తన తాజా నివేదికలో వెల్లడించింది. ఇది గత అంచనా కంటే 21 మిలియన్లు ఎక్కువ కావడం గమనార్హం. ప్రస్తుత అంచనాల ప్రకారం 2025 నాటికి వివిధ దేశాలు 2 లో..

# జన గణన'కు గెజిట్ నోటిఫికేషన్

2026 సెప్టెంబరు ఆఖరు నాటికే జన గణన పూర్తి కానుంది. ఈ ప్రాంతాలకు 2026 అక్టోబరు 1ని రెఫరెన్స్ తేదీగా ప్రకటించింది.జన గణన కోసం మొత్తం 34 లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు, 1.34 లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ అంతా ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిటల్ రూపంలోనే సాగుతుంది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదు చేసే వెసులుబాటు కూడా ఉంది. డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర హోంశాఖ తెలిపింది. సమాచారణ సేకరణ,బదిలీ, స్టోరేజీని అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు పేర్కొంది.జనాభా లెక్కల సన్నాహాలను సమీక్షించేందుకు జూన్? 15న దిల్లీలో జరిగిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన సమావేశం జరిగింది. అందులో కేంద్ర హోం కార్యదర్శి, రిజిస్ట్రార్ జనరల్, భారత్ జనాభా లెక్కల కమిషన్(ఆర్‌జీ, సీసీఐ),ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. జూన్ 16న జనగణన గెజిట్ నోటిఫికేషన్?ను విడుదల అవుతుందని ఆ సమావేశంలో అప్పుడే చెప్పారు. ఇప్పుడు నోటిఫికేషన్ విడుదలైంది.




# ప్రధాని మోదీకి అరుదైన గౌరవం

మొదటిపేజీ తరువాయి

అత్యున్నత పురస్కారంతో మోదీని అకడి ప్రభుత్వం సత్కరించింది. సైప్రస్ అత్యున్నత పురస్కారం 'ది గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మకారి యోస్'ని ప్రధాని అందుకున్నారు. ఈ అవార్డుతో తనను సత్కరించినందుకు సైప్రస్ ప్రభుత్వానికి ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డును ఇరు దేశాల మధ్య ఉన్న స్నేహానికి అంకితం చేస్తున్నట్లు ప్రధాని ఈ సందర్భంగా ప్రకటించారు. ఆ దేశ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలైడ్స్ ఆహ్వానం మేరకు ప్రధాని సైప్రస్ వెళ్లారు. జూన్ 15, 16 తేదీల్లో ప్రధాని అక్కడ పర్యటించనున్నారు. కాగా గడిచిన రెండు దశాబ్దాల్లో భారత ప్రధాని సైప్రస్ దేశంలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ పర్యటనలో ప్రధాని మోదీ.. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలైడ్స్‌తో భేటీ అయ్యారు. ఇరు దేశాల ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు. సైప్రస్ పర్యటన అనంతరం ప్రధాని కెనడాలో జరుగుతున్న జీ7 సదస్సుకు హాజరుకానున్నారు. అనంతరం క్రొయేషియాలో కూడా పర్యటించనున్నారు.

# రైతు భరోసా నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి!

మొదటిపేజీ తరువాయి

నిధులు జమ చేశారు. రాబోయే 9 రోజుల్లో రైతుల ఖాతాల్లో 9 వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇవాళ తొలి విడతగా రెండు ఎకరాల వరకు భూమి ఉన్న రైతుల ఖాతాల్లో తెలంగాణ ప్రభుత్వం నిధులు జమ చేసింది. రైతులందరి ఖాతాలలోకి ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా నిధుల వేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 41.25 లక్షల మంది రైతులకు సంబంధించిన 39.16 లక్షల ఎకరాలకు గాను రూ. 2349.83 కోట్ల రైతు భరోసా నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. రానున్న 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను 70,11,984 మంది రైతుల అకౌంట్లలో జమ చేయనున్నట్టు తెలిపింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రైతును రాజుగా చేయడమే కాదు.. వ్యవసాయాన్ని పండగా చేయడమే ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. రైతుల ఆశీర్వాదం ఉంటేనే పాలకుల కుర్చీలు పదిలంగా ఉంటాయన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతులు ఎప్పుడూ రాజులేనన్నారు.



# జైలుకు వెళ్లాలని కేటీఆర్‌కు ఆరాటం


భావించి కేటీఆర్ కూడా జైలుకు పోయి పథకం రచించాలని అనుకుంటున్నారని సెటైర్ విసిరారు. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలని అనుకుంటున్నారన్నారు. తోడేళ్ళలా దోచుకుని... ఇప్పుడు వినయం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. 'కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారు .. మా సీఎం పౌరుషంతో మాట్లాడుతున్నారు' అని అన్నారు. కేటీఆర్ వ్యవహారాన్ని దర్యాప్తు సంస్థలే చూసుకుంటాయని తెలిపారు. ఈరోజు ముఖ్యమంత్రి అధ్యక్షతన ఐసీసీసీలో జరుగనున్న మంత్రివర్గ సమావేశంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత వస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. కాగా.. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ ఎదుట విచారణకు హాజరయ్యారు మాజీ మంత్రి కేటీఆర్. విచారణకు ముందు కేటీఆర్ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఇప్పటికి మూడు సార్లు విచారణకు పిలిచారని, ముప్పైసార్లు విచారణకు పిలిచినా హాజరవుతానన్నారు. తనను ఏసీబీ విచారణకు పిలిచి రాక్షసానందం పొందుతున్నారని, అవసరమైతే తనను అరెస్ట్ కూడా చేయొచ్చంటూ వ్యాఖ్యలు చేశారు. అయినప్పటికీ తనకు జైలు, కేసులు కొత్తేమీ కాదని తెలంగాణ ఉద్యమ సమయంలో జైలుకు వెళ్లి వచ్చానంటూ మాజీ మంత్రి ట్వీట్ చేశారు. జైలు గురించి కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపైనే మంత్రి సీతక్క సెటైరికల్ కామెంట్స్ చేశారు.



# మున్సిపల్ అధికారులపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం

ఇస్తారు. ఈలోగా అక్కడ భవన నిర్మాణం మొత్తం పూర్తయిపోతుంది. ఆ తర్వాత కూల్చివేత పేరుతో డ్రామా మొదలుపెడతారు" అంటూ అధికారుల తీరుపై మండిపడింది. ప్రాంతాల వారీగా పర్యవేక్షణకు అధికారులు ఉన్నప్పటికీ అక్రమ నిర్మాణాలు ఎలా సాధ్యమవుతున్నాయని హైకోర్టు ప్రశ్నించింది. "పన్నులు వసూలు చేసేటప్పుడు మాత్రం ఆ భవనం వివరాలన్నీ మీకు కచ్చితంగా తెలుస్తాయి. కానీ, అక్రమంగా నిర్మిస్తున్నప్పుడు మాత్రం మీ దృష్టికి రాదా?" అని నిలదీసింది. ఇలాంటి నిర్లక్ష్య వైఖరి వల్లనే అక్రమ కట్టడాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని అభిప్రాయపడింది. ప్రస్తుత పిటిషన్‌కు సంబంధించి, బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (బీఆర్ఎస్)పై ప్రభుత్వం నిర్ణయం తీసుకునేంత వరకు యథాతథ స్థితిని కొనసాగించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అనంతరం, ఈ కేసు తదుపరి విచారణను వచ్చే నెలకు (జులై) వాయిదా వేసింది.

మొదటిపేజీ తరువాయి




# భారత్ కొత్త వ్యూహం

మొదటిపేజీ తరువాయి

వినియోగంతో పాటు, సింధు జలాల ఒప్పందం ప్రకారం పశ్చిమ నదులైన సింధు, జీలం, చీనాబ్ నదుల నుంచి భారత్‌కు కేటాయించిన వాటాను సంపూర్ణంగా వాడుకోవాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఫలితంగా పాకిస్థాన్‌కు వెళ్లే అదనపు నీటి ప్రవాహం గణనీయంగా తగ్గనుంది. జమ్మూకశ్మీర్‌లోని కథువా జిల్లాలో అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఉఝ్ బహుళార్థ సాధక ప్రాజెక్టును (జలవిద్యుత్, సాగునీరు, తాగునీరు) కూడా పునరుద్ధరించాలని కేంద్రం నిర్ణయించింది. చీనాబ్ నదిని రావి-బియాస్-సట్లెజ్ నదులతో అనుసంధానించే ఈ ప్రతిపాదిత కాలువ, ఇప్పటికే ఉన్న కాలువ నిర్మాణాలను జమ్మూ, పంజాబ్, హర్యానా, రాజస్థాన్‌లలోని 13 ప్రాంతాలలో కలుపుతుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. దీని ద్వారా ఇందిరా గాంధీ కాలువకు (సట్లెజ్-బియాస్) నీటిని చేరవేయనున్నారు. ఈ పరిణామాలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ, "రాబోయే మూడేళ్లలో సింధు జలాలను కాలువల ద్వారా రాజస్థాన్‌లోని శ్రీ గంగానగర్‌కు తీసుకువెళ్తాం. దీనివల్ల దేశంలోని పెద్ద విస్తీర్ణంలో సాగునీటి సౌకర్యాలు మెరుగుపడతాయి, అదే సమయంలో పాకిస్థాన్ ప్రతి నీటి బొట్టు కోసం అల్లాడుతుంది" అని అన్నారు. ఏప్రిల్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన నేపథ్యంలో, చీనాబ్ నదిపై ఉన్న బగ్లిహార్, సలాల్ జలవిద్యుత్ ప్రాజెక్టుల జలాశయాల పూడికతీత వంటి స్వల్పకాలిక చర్యలతో పాటు ఈ దీర్ఘకాలిక ప్రాజెక్టులను కూడా ప్రభుత్వం చేపడుతోంది. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న పాకల్ దుల్ (1000 మెగావాట్లు), రాట్లే (850 మెగావాట్లు), కిరు (624 మెగావాట్లు), క్వార్ (540 మెగావాట్లు) వంటి జలవిద్యుత్ ప్రాజెక్టులను వేగవంతం చేయడం ద్వారా కూడా సింధు జలాలను మరింతగా వినియోగించుకోవాలని భారత్ భావిస్తోంది.

## 27 కోట్ల మంది

# చిన్నారులు బడికి దూరం!



మొదటిపేజీ తరువాయి

నిర్దేశించుకున్న జాతీయ విద్యా లక్ష్యాలకు దాదాపు 75 మిలియన్ల మేర వెనుకబడి ఉంటాయని జీఈఎం బృందం హెచ్చరించింది. ఈ గణాంకాలు ప్రపంచ విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను స్పష్టం చేస్తున్నాయి. బడి బయట పిల్లల సంఖ్య ఊహించిన దానికంటే ఎక్కువగా నమోదు కావడానికి గల కారణాలను కూడా నివేదిక విశ్లేషించింది. ఈ పెరుగుదలకు ప్రధానంగా రెండు కారణాలున్నాయని తెలిపింది. మొదటిది, కొత్తగా సేకరించిన విద్యార్థుల నమోదు, హాజరుకు సంబంధించిన గణాంకాల వల్ల సుమారు 8 మిలియన్ల (38 శాతం) పెరుగుదల నమోదైందని పేర్కొంది. రెండోది, 2021లో ఆఫ్ఘనిస్థాన్‌లో సెకండరీ పాఠశాల వయసు బాలికల విద్యపై విధించిన నిషేధం కూడా ఈ పెరుగుదలకు గణనీయంగా దోహదపడిందని నిన్న విడుదలైన ఈ నివేదిక వివరించింది. ఈ గణాంకాలు ప్రపంచ దేశాలు తమ విద్యా విధానాలను సమీక్షించుకుని, సార్వత్రిక విద్య లక్ష్యాలను చేరుకోవడానికి మరింత పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కి చెబుతున్నాయి. ముఖ్యంగా సంఘర్షణ ప్రభావిత ప్రాంతాలు, బాలికల విద్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# తెలంగాణకు మరో 7 కొత్త నవోదయ విద్యాలయాలు మంజూరు

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఊతమిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రానికి కొత్తగా మరో ఏడు జవహర్ నవోదయ విద్యాలయాలను (జేఎన్‌వీ) మంజూరు చేసింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులను సోమవారం జారీ చేసింది. గత ఏడాది డిసెంబర్‌లోనే ఈ కొత్త విద్యాలయాల ఏర్పాటుకు సూత్రప్రాయంగా ఆమోదం లభించినప్పటికీ, ఇప్పుడు పరిపాలనాపరమైన అనుమతులు ఖరారయ్యాయి. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో నాణ్యమైన విద్య మరింత మంది విద్యార్థులకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారికి అందుబాటులోకి రానుంది.

– కొత్త విద్యాలయాలు ఏర్పాటయ్యే జిల్లాలు

కేంద్రం తాజాగా మంజూరు చేసిన ఏడు నవోదయ విద్యాలయాలను భద్రాద్రి కొత్తగూడెం, జగిత్యాల, మహబూబ్‌నగర్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నిజామాబాద్, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం తెలంగాణలో కరీంనగర్, కుమురంభీం ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్, నల్గొండ, కామారెడ్డి, వరంగల్, రంగారెడ్డి, సిద్దిపేట, ఖమ్మం జిల్లాల్లో కలిపి మొత్తం 9 నవోదయ విద్యాలయాలు ఉన్నాయి. ఈ కొత్త వాటితో కలిపి రాష్ట్రంలో జేఎన్‌వీల సంఖ్య 16కు చేరుతుంది.

– కేబినెట్ నిర్ణయం, దేశవ్యాప్త విస్తరణ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 28 కొత్త నవోదయ విద్యాలయాలు, 85 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ఇందులో భాగంగానే తెలంగాణకు ఈ ఏడు విద్యాలయాలు దక్కాయి.

# పార్టీకోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది

**- చిన్నకోడూర్ మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిని సన్మానించిన మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్**



తొలి అడుగు, చిన్నకోదూరు, జూన్ 16 : చిన్నకోడూరు మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలిగా నూతనంగా నియమకమైన చెర్లంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సింగిరాల లక్ష్మి గారిని చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్టీ క్లిష్ట పరిస్థితిలో పార్టీకోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు సరైన సమయంలో గుర్తింపు దక్కుతుందన్నారు అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలు మరియు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ముఖ్యమంత్రి సంకల్పన్నీ ప్రజల్లోకి తీసుకువెళ్లి వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్షంగా పనిచేయాలని సూచించారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సింగిరాల లక్ష్మి మాట్లాడుతూ తన నియామకానికి సహాకరించిన నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పూజల హరికృష్ణకి, జిల్లా మహిళ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి , చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ గార్లకు కృతజ్ఞతలు తెలియజేసారు ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు సందబోయిన పర్శరాం,వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల రాజు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్, ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షులు నముండ్ల వినోద్,నాయకులు జక్కుల నాగరాజు,ద్యావ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలు అద్భుతంగా తీర్చి దిద్దుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

తొలి అడుగు, సిద్దిపేట, జూన్ 16 : ప్రభుత్వ పాఠశాలలో అద్భుతంగా తీర్చిదిద్దుతున్న కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్.ఎస్.యు.ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి .అజ్మత్ అలీ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ పాఠశాలను పూనా ప్రారంభమైన రోజునుండే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్లో అందజేయడం ప్రజాపాలన సంకేతం విద్యార్థులను ఉన్నంత విద్యలు చదువుకోవడమే ప్రభుత్వ లక్ష్యం అనే కొని ఆడారు.ఈ కార్యక్రమంలోఎన్ .ఎస్ .యు .ఐ టౌన్ అధ్యక్షులు సాయి ప్రతాప్, ఎన్ .ఎస్ .యు .ఐ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, కే .మధు, తదితరులు ఉన్నారు.




**- ఎన్ .ఎస్.యు.ఐ జిల్లా ఉపాధ్యక్షులు యండి.అజ్మత్ అలీ**

# మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కమ్మర్లపల్లిలో “ఆత్మీయ మిత్ర బృందం

తొలి అడుగు, చిన్నకోదూరు, జూన్ 16 : సాయి విద్యానగర్ కాలనీ సిద్ధిపేట వారు రూ 8000 ల విలువ గల టై,బెల్ట్ లను విద్యార్థులకు ఇవ్వడం జరిగింది, ఇట్టి క%శ్రీ% కార్యక్రమంలో లో ఆత్మీయ మిత్ర బృందం అధ్యక్షులు శంకర సర్ గారు మాట్లాడుతూ విద్యార్థుల బాగా చదివి ఉన్నత స్థితి కి ఎదగాలని చెప్పారు, దేశ , రాష్ట్ర భవిషత్ విద్యార్థుల చేతిలోనే ఉంది అని గుర్తుచేశారు,బాగా చదివిన అందరూ కూడా చదువు కు సహకారం అందిస్తారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పానుగంటి నర్సింహా చారి తెలిపారు. ఇట్టి కార్యక్రమములో శ్రీనివాస్,శంకర్, సాయి ప్రకాశ్ మరియు టీచర్స్ రేణుక,మమత, రేణుక లు పాల్గొన్నారు.



# గృహ కార్మికుల సంక్షేమానికి చట్టాన్ని రూపొందించాలి.

**- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన**

తొలి అడుగు, సిద్దిపేట్, జూన్ 16 : గృహ కార్మికుల సంక్షేమానికి సమగ్ర చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన డిమాండ్ చేశారు. డిబిఎఫ్ అధ్వర్యంలో సోమవారంనాడు 14 వ అంతర్జాతీయ గృహ కార్మికుల దినోత్సవాన్ని సిద్దిపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన మాట్లాడుతూ గృహ కార్మికుల సంక్షేమానికి చట్టం రూపొందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించిన పట్టించుకోవడం లేదన్నారు.ప్రజా పాలనలో గృహ కార్మికుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటామని ఇచ్చిన హమిలను సియం రేవంత్ రెడ్డి నిలబెట్టుకొవాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 11 లక్షల గృహకార్మికులు వున్నారని వీరంతా ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీలేనని చెప్పారు.గృహ కార్మికులకు కనీస వేతనాలు అందక శ్రమ దోపిడికి గురవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చట్టం చెయాలన్నారు. కేరళ,మహరాష్ట్ర,తమిళనాడు తరహాలో తెలంగాణ లో గృహ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు.ఆదివారంనాడు సెలవు ఇవ్వాలని,పెన్షన్ ఇవ్వాలని గృహ కార్మికులను కార్మకులుగా గుర్తించి సామాజిక భద్రత కల్పించాలన్నారు. గృహ కార్మికుల పై లైంగిక వేధింపులు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. దళిత మహిళ మరియమ్మను దొంగతనం పేరుతో లాకప్ డెత్ కు గురిచేశారని ప్రజా పాలనలో షాద్‌నగర్ లో గృహ కార్మికురాలైన దళిత. మహిళ సునీతను లాకప్ చిత్రహింసలకు గురి చేసారని అవేదన వ్యక్తం చేశారు. గృహ కార్మికుల కు డబుల్ బెడ్ రూమ్ లు,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు.గృహ కార్మకుల హక్కుల పరిరక్షణకు సంఘటిత ఉద్యమాలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ నాయకులు ఉమక్క,శారద,సునీత,మీనా తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం




తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 16 : ప్రజా ప్రభుత్వ అధినేత రైతు బాంధవుడు శ్రీ రేవంత్ రెడ్డి గారికి పాలాభిషేకం చేయడం జరిగింది రైతు భరోసా విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి చైర్మన్ సర్దార్ ఖాన్ డైరెక్టర్ యాదయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# జర్నలిస్ట్ పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

**- డీఈఓ కు వినతిపత్రం అందజేసిన టీఎస్ జేయూ**



తొలిఅడుగు, జనగామ, జూన్ 16 : జనగామ : జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని టీఎస్ జేయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ కోరారు. ఈ మేరకు టీ ఎస్ జే యు జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం డీఈఓ భోజయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ జిల్లాలో పని చేస్తున్న జర్నలిస్టులు చాలా వరకు పేద, మధ్య తరగతికి చెందిన వారే ఉన్నారని వివరించారు. వారి పిల్లల చదువుల కోసం ప్రైవేటు స్కూళ్లలో ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. కాగా డీఈఓ సానుకూలంగా స్పందించి ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను త్వరగా అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయూ ఉపాధ్యక్షుడు గంగిశెట్టి మహేష్ కుమార్, కోశాధికారి కొన్నే ఉపేందర్, కార్యవర్గ సభ్యులు చేల్లోజు నవీన్ కుమార్, ఓంకార్, గన్ను కార్తీక్, ఎండీ అఫ్రోజ్, ప్యాట రాజు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**- గంజాయి ఇతర మత్తుపదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు పిల్లలను ఒక కంటితో కనిపెడుతూ ఉండాలి**






తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 16 : గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ గురించి నార్కటిక్స్ డాగ్స్ అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గజ్వేల్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడం గారి ఆదేశానుసారం గజ్వేల్ పట్టణంలో బస్టాండ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ముట్రాజ్ పల్లి రోడ్డులో ఉన్న పాన్ డబ్బాలు, టీ పాయింట్స్ లలో పట్టణ శివారు ప్రాంతంలో మరియు ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు మరియు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా గజ్వేల్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ స్పెషల్ పార్టీ సిబ్బంది గజ్వేల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే..

తొలిఅడుగు, ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ముదురుతున్న ఉద్రిక్తతలు, క్రూడ్ ఆయిల్ ధరల్లో పెరుగుదల కారణంగా స్టాక్ మార్కెట్లు గత శుక్రవారం భారీ నష్టాలను చవిచూశాయి. అయితే ఈ వారాన్ని మాత్రం కాస్త సానుకూలంగా ప్రారంభించాయి. ద్రవ్యోల్బణం తగ్గడం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీ రేట్లను అరశాతం మేర తగ్గించడం, సాధారణానికి మించి వర్షపాతం నమోదవుతుందనే అంచనాల కారణంగా మార్కెట్లలో పాజిటివ్ సెంటిమెంట్ నెలకొంది. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప లాభాల్లో కొనసాగుతున్నాయి. గత శుక్రవారం ముగింపు (81, 118)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభాల్లోకి దూసుకెళ్లింది. ఒక దశలో ఏకంగా 300 పాయింట్లకు పైగా లాభపడి 81, 409 వద్ద గరిష్టాన్ని తాకింది. అయితే ప్రస్తుతం మళ్లీ కిందకు దిగి వచ్చింది. ప్రస్తుతం ఉదయం 10 గంటల సమయంలో సెన్సెక్స్ 46 పాయింట్ల లాభంతో 81, 170 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 14 పాయింట్ల లాభంతో 24, 732 వద్ద రోజును ముగించింది. సెన్సెక్స్‌లో పీఐ ఇండస్ట్రీస్, ఆయిల్ ఇండియా, సిప్లా, ఎమ్‌సీఎక్స్ ఇండెక్స్, షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా షేర్లు లాభాల్లో ఉన్నాయి.

# మణుగూరు సింగరేణి ప్రైవేట్ ఓబీ కంపెనీ లో భారీ ప్రమాదం.

- ఇద్దరికి తీవ్ర గాయాలు ఒకరి ప్రరిస్థితి విషమం
- గతంలోనే తొలిఅడుగు పత్రిక కారిమికుల తరుపున ప్రశ్నించింది
- కంపెనీ లోపాలను, ఫిట్నెస్ లేని వాహనాలు, పర్యవేక్షణ లేని సింగరేణి యాజమాన్యం గురించి గతంలోనే హెచ్చరించిన తొలి అడుగు పత్రిక


తొలిఅడుగు, మణుగూరు, జూన్ 16 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని సింగరేణి అనుబంధ సంస్థ ప్రైవేటు దుర్గ ఓపెన్ లో భారీ ప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం అర్ధరాత్రి సమయంలో భారీ వాహనం బ్రేక్ డౌన్ అయింది దాని రిపేరు చేయుటకు ఇద్దరు మెకానికులు అక్కడకు చేరుకొని వాహనాన్ని తీసుకువచ్చే ప్రయత్నంలో లోడర్ తో వెనకనుంచి నెట్టుకుంటూ వచ్చారు కొంత దూరం వచ్చాక రోడ్డు మార్గం ఉన్న కరెంటు పోల్ కు డి కొట్టడం జరిగింది. ప్రమాదం జరిగిన వెంటనే సహెూద్యోగులు అప్రమత్తమై గాయపడిన వారిని కొత్తగూడెం సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి తీవ్రంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించే అవకాశం ఉంది. ఈ ప్రమాదాలకు కారణం చాలా వరకు ఫిట్నెస్ లేని వాహనాలు మరియు అధిక లోడుకు అనుగుణంగా పెద్ద వాహనాలకు వెనుక భాగంలో డోరు అమర్చడం.ఈ డోర్లు అమర్చడం వల్ల లోడు లిఫ్టింగ్ సమయంలో పెద్ద రాళ్లు డోర్ కు అడ్డుపడి ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాలకు వెనుక భాగంలో డోర్లకు అనుమతులు లేకపోయినా ప్రైవేట్ ఓబీ కంపెనీ ఉపయోగిస్తూ కార్మికుల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. ప్రతి వాహనముకు 75 టన్నుల కెపాసిటీ ఉంటే కంపెనీ మాత్రం 108 టన్నుల అధికలోడుతో వాహనాలను డ్రైవర్లతో బలవంతంగా నడిపిస్తున్నారు దీనివల్ల డ్రైవర్లకు అనేక ఆరోగ్య సమస్యలతో నెల జీతం లో సగం హాస్పిటల్ ఖర్చులకే సరిపోతుంది అధిక లాభాల మత్తులో కార్మికులపై అధిక భారం మోపుతున్నారు సింగరేణి భూ నిర్వాసితులకు ఇచ్చే వెహికల్ టెండర్స్ లోని వాహనాలకు సింగరేణి ఫిట్నెస్ అధికారులు, సేఫ్టీ అధికారులు ప్రతినెల రెండుసార్లు ఫిట్నెస్ చేస్తారు. 100 రూల్స్ పెడతారు. ఎందుకంటే ఈ వాహనాలను అధికారులకు ఉపయోగిస్తారు. ఈ ప్రైవేట్ కంపెనీ వాహనాలకు మాత్రం షరతులు వర్తించవు. కారణం సింగరేణి అధికారులకు ప్రైవేట్ ఓబీ కంపెనీ యాజమాన్యానికే తెలుసు. ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నా విషయం బయటికి రానివ్వడం లేదు. ఇన్ని ప్రమాదాలు జరుగుతున్న చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. వారికి కార్మికుల ప్రాణాలు అంటే లెక్క లేదా? వాళ్ల సమస్యలకు పరిష్కారం లేదా? ప్రైవేట్ కంపెనీ అధిక ఉత్పత్తి అధిక లాభాలే ముఖ్యమా? కార్మికులు ఏ అధికారులకు చెప్పుకోవాలి? అంతేకాకుండా కార్మికులకు ఆదివారం పని చేస్తే రెండు మస్టర్లు, పండగ సమయంలో పనిచేస్తే మూడు మస్టర్లు ఇవ్వాలి. కానీ ఈ ప్రవేట్ కంపెనీ ఆదివారం పని చేస్తే ఒకటే మస్టర్ ఇచ్చి, పండగ సమయంలో రెండు మస్టర్లు ఇచ్చి కార్మికుల శ్రమని దోచుకుంటుంది. కంపెనీ మాత్రం బిల్లులో ఆదివారం రెండు మస్టర్లు, పండగ సమయంలో మూడు మస్టర్లు తీసుకుంటుంది. దీనిపై సింగరేణి అధికారులు గానీ ప్రభుత్వ అధికారులు గానీ రాజకీయ నాయకులు గాని స్పందించడం లేదు. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునేందుకు సింగరేణి అధికారులు, పోలీసులు విచారణ ప్రారంభించారు.

# కాంగ్రెస్ పార్టీ అంటే రైతుల ప్రభుత్వం



తొలిఅడుగు, జమ్మికుంట, జూన్ 16 : జమ్మికుంట మండల పరిధిలోకి రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ప్రారంభోత్సవము కార్యక్రమం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చే ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వావిలాల రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం సోమవారం రోజున పాల్గొన్నారు రైతులు ప్రతి మంగళవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని వీక్షించే శాస్త్రవేత్తలు అందించే సలహాలు పాటించి అధిక దిగుబడులు పొందవలసిందిగా తెలియజేసినారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల అభివృద్ధి అధికారి భీమేష్ ఏఈఓ అర్చన వావిలాల గ్రామ పంచాయతీ కార్యదర్శి రాము మాజీ ఎంపీటీసీ మహేంద్ర చారి కాంగ్రెస్ పార్టీ వావిలాల గ్రామ శాఖ అధ్యక్షుడు వానరాశి జాను రైతు సోదరులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతుబంధు నిధుల విడుదల చేయడం పై హర్షం



తొలిఅడుగు, జూన్ 16 : రైతు బంధు నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డికి రైతు ప్రజా సంఘాల సమాఖ్య దన్యవాదా లు పోలాడి రామారావు ఎకరాలతో కట్ ఆఫ్ సంబంధం లేకుండా రైతులు సాగు చేసిన అన్ని ఎకరాలకు ప్రస్తుత ఖరీఫ్ పంటకు ఎకరాకు 6 వేలు చొప్పున సోమవారం రైతు నేస్తం కార్య క్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి రైతు బందు నిధులు విడుదల చేయడం పట్ల రైతు ప్రజాసంఘాల సమాఖ్య తరపున దన్యవాదాలు తెలుపుతున్నట్లు రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ప్రకటించారు. ప్రస్తుత ఖరీఫ్ పంట సాగు ప్రారంభించిన రాష్ట్ర వ్యాప్త అన్నదాతలకు ఈ పంట బెట్టుబడి సహాయం ఎంతో ఉపకరిస్తుందని పోలాడి రామారావు పేర్కొన్నారు. అన్నదాతలకు అన్ని రకాల వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులకు గతం లో లాగా సబ్సిడీ పై సకాలంలో అందజేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులు నిర్మించుకున్న ఇండ్లకు నెంబర్లు వేయాలని సిపిఎం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలి







- వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ హామీ

తొలిఅడుగు, జనగాం, జూన్ 16 : జనగామ . జనగామ పట్టణంలో మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులు నిర్మించుకున్న ఇండ్లకు ఇంటి నెంబర్లు వేసి కనీస సౌకర్యాలు కల్పించాలని జనగామ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సిపిఎం బృందం జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం బృందానికి జిల్లా కలెక్టర్ వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ధర్నా దగ్గర జరిగిన సభకు పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు. కనుక రెడ్డి మాట్లాడుతూ 2012 13 సంవత్సరంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం జనగాం పట్టణంలోని నిరుపేదలకు 114 4 పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి పట్టాలు ఇవ్వడం జరిగింది. పేదలు అనేక ఇబ్బందులు పడి ఇంటి నిర్మాణం చేసుకున్నారు కానీ గత ప్రభుత్వంలోని ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గాని పేదలకు అన్యాయం చేస్తూ వారి సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. ఇంటి నెంబరు వేయకపోవడంతో కనీస సౌకర్యాలు అయిన మంచినీళ్లు విద్యుత్తు రోడ్లు వేయకపోవడంతో అక్కడ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ నిర్మించిన ఇంట్లో ఉండలేక కిరాయిలు కట్టలేక పేదలు ఇబ్బందులు పడుతున్నారు అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కిరాయి ఉన్న ఇంటిలో ఎవరైనా కుటుంబ సభ్యులు చనిపోతే ఇంటి యజమానులు అక్కడ శవాన్ని వేయడం లేదు దీనితో కిరాయికున్న ప్రజలు అవమానానికి గురి అవుతున్నారు. పేదల ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం అని గొప్పలు చెప్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా కనీస సౌకర్యాలు కల్పించి పేదల ను ఆదుకోవాలని కనకా రెడ్డి డిమాండ్ చేశారు లేని పక్షంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు ఈ. అహల్య బోట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి పుత్కనూరి ఉపేందర్ బి చందు నాయక్ నాయకులు నిత్య నాయక్ పట్టకం సభ్యులు బోట్ల శ్రావణ్ పాము శ్రీకాంత్ బాలమణి పాముకుంట్ల చందు సుమ మూడో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఉపాధ్యక్షురాలు ఎండి గౌసియా నాజియా మనీ జయ అండాలు వెంకటేష్ సుధాకర్ జయ బాలస్వామి సౌందర్య కమల శశిరేఖ మల్లేష్ రాజ్ బాలస్వామి చారి, తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుక కంకర ఐరన్ ధరల దోపిడి

తొలిఅడుగు, ఇల్లంతకుంట, జూన్ 16 : పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులందరూ భయాందోళనకు గురవుతున్నారు ఇసుక కంకర ఐరన్ వంటి వస్తువులకి అధిక ధరలు పెంచి దోచుకుంటున్న దుకాణదారులు పేద ప్రజలకు అతి తక్కువ ధరలకు అందిస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీన్ని గమనిస్తారా లేదా గాలికి వదులుతారా వేచి చూడాలి.

# జనగామ బిజెపి పట్టణ ముఖ్య నాయకుల సమావేశం




తొలిఅడుగు, జనగాం, జూన్ 16 : బిజెపి జనగామ పట్టణ ముఖ్య నాయకుల సమావేశంలో భాగంగా నరేంద్ర మోడీ కి 11 సంవత్సరాల సంక్షేమ ఆర్థిక అభివృద్ధి ఫలాల గురించి పట్టణ అధ్యక్షులు బొమ్మ కంటీ అనీల్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ వచ్చి కాంగ్రెస్ 70 సంవత్సరాలలో చేయని అభివృద్ధిని అనేక సమస్యలను పరిష్కరించి పేద ప్రజలకు ఆర్థికపరమైన జీవన శైలిని అందించడంలో విజయం సాధించింది అదేవిధంగా 370 ఆర్టికల్ రద్దుచేసి కాశ్మీర్ నీ భారత్ లో భాగం అని సమస్యలు లేని ప్రశాంతమైన జీవనశైలిని బిజెపి పార్టీ అందించింది 70 కోట్ల ప్రజానీకానికి గత నాలుగు సంవత్సరాలుగా ఉచిత రేషన్ బియ్యాన్ని అందించింది త్రిబుల్ తలాక్ నీ రద్దు చేసింది వక్ఫ్ చట్టాన్ని సంవరించి అన్ని రకాల పేద ప్రజలకు న్యాయం చేకూర్చడం జరిగింది అదేవిధంగా సింధూర్ ఆపరేషన్ విజయవంతంగా సాధించింది టెర్రరిస్ట్ అనే వారిని పూర్తిగా నివారెచ్చే విధంగా చర్యలు తీసుకున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జనగామ కన్వీనర్ పజ్జూరి లక్ష్మీ నరసయ్య బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దేవరాయ ఎల్లయ్య జిల్లా కన్వీనర్ బాగాల నవీన్ రెడ్డి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కత్తుల లక్ష్మి బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్దోజు జగదీష్, తోకల హరీష్ పట్టణ ఉపాధ్యక్షులు సురోజు హరిప్రసాదు, బింగి రమేష్ సంపత్ ఎనగందుల భాస్కర్, ఆకుల క్రాంతి సర్దార్ రష్ఫర్ సింగ్ ఉలంగుల రాజు చందు మొదలగు వారు పాల్గొన్నారు.

# సంపాదకీయం

కల్లోల జీవితంపై అక్షరాల వంతెన

నోట్స్ కొనే డబ్బుల్లేక, ఖాళీ సిగరెట్ పెట్టె మీద టీచర్ చెప్పిన పాఠాలు రాసుకుని, వాటిని దారాలతో కుట్టి, చూరుకు వేలాడ దీసి, తీరిక సమయాల్లో చదువుకుని... ఇలాంటి కల్లోల జీవితం లోంచి కమ్యూనిస్టుగా, రచయితగా, అనువాదకుడిగా ఆదర్శవంతమైన జీవితం లోకి ఎదిగారు ఆలూరి భుజంగరావు. శిక్షించకపోతే చదువు రాదని పిల్లల కండ్లలో మిరియపు గంధం పెట్టడం, తల్లిదండ్రులే తమ పిల్లల్ని కమ్మరి దగ్గరికి తీసుకెళ్లి కాళ్లకు సంకెళ్లు వేయించడం వంటి అమానుష పద్ధతులు పాటించే కాలంలో%-% మూడోతరగతి వాచకం కొనమని గొడవపెట్టినందుకు కొనలేని దుస్థితిలో తండ్రి చింతబరికతో చావ బాదడంతో భుజంగరావు గారి చదువు అర్ధాంతరంగా ఆగిపోయింది. తర్వాతేముందీ... గోళీలాటలూ, బీడీలు కాల్చడాలూ, ఇంట్లో బియ్యం ఎత్తుకెళ్ళి సినిమాలు చూడ్డం, చిరుతిళ్ళూ, చిల్లర తిరుగుళ్ళూనూ!

తొమ్మిదో ఏట పొట్టకూటి కోసం పాట్లు మొదలయ్యాయి. వృద్ధుడైన తండ్రి వల్ల పూట గడవని స్థితిలో భుజంగరావు అన్నలతో కలిసి మధూకరం (భిక్ష) తెచ్చేవారు. పదేళ్ల వయసులోనే హోటల్ కార్మికుడిగా చేరి 23వ ఏట దాకా గుంటూరు, బెజవాడ, తెనాలి, బాపట్ల, చేబ్రోలు పట్టణాల హోటళ్లలో చాకిరీ చేశారు. తిండీ నిద్రా అక్కడే. తెల్లవారు జామున 4 గంటల నుండి రాత్రి 10 గంటలవరకూ పొగలో సెగలో పని. పొట్టకూటి కోసం అలా పాట్లు పడుతూనే హిందీ, తమిళం, కన్నడం, భాషల్ని నేర్చుకున్నారు. కథలు రాశారు. అవి చదివిన కష్టమర్లు హోటల్లో ఈయన్ని చూసి "ఆ రచయిత ఈయనా!" అని మొహం తిప్పుకుపోయే వారట. ఖాళీ సమయాల్లో పుస్తకాలు చదవడం చూసి యజమానులు కస్సుమ నేవారు. నెల జీతంతో పాటు బీడీలకు అర్ధణా దక్షిణ ఇచ్చేవారు. అవి కాల్చుకోడానికి పది నిమిషాల విరామం ఇచ్చే వారు. బీడీలు కాల్చక పోతే అర్ధణాతోపాటు ఆ విరామమూ పోతుందని బీడీలు కాల్చారు. ఓ పక్క హోటల్లో పనిచేస్తూనే, సంగీతం నేర్చుకోవాలన్న ఒక గురువు సలహా ప్రకారం తెల్లవారుజామున చలిలో స్వరసాధన కోసం పార్కులో కూర్చుని, ఎలుగెత్తి అరిచి, లాభం లేదని విరమించుకున్నారు. కొన్నాళ్ళు చిత్రకళ అభ్యసించి థియేటర్లలో బోర్డులు రాసి చేతులు కాల్చుకున్నారు. సురభి నాటక సంస్థలో చేరి చిట్టిపొట్టి వేషాలేశారు. మద్రాసువెళ్లి పూట భోజనమూ, ఐదు రూపాయల కూలీకి 'గొల్లభామ', 'నారద నారది' సినిమాల్లో అతిథి పాత్రలేశారు. దుర్భర జీవితాన్ని గడుపుతూనే హిందీ భాషా సాహిత్యాల అధ్యయనం కోసం హిందీ నేర్చుకున్నారు. ఆయనకు హిందీ నేర్పిన గురువు కూడా ఒక హోటల్ పనివాడే కావడం విచిత్రం. పలక కూడా కొనుక్కోలేని దీన స్థితి చూసి పాపం ఆ గురువే పలక కొనిచ్చాడు. మద్రాసులో అద్దెగది. చింకిచాప కూడాలేని దుస్థితి. ఒక వార్తా పత్రిక మీద పడుకుని మరో పత్రికను కప్పుకుని కాలక్షేపం చేశారు. బ్రతకడానికి హిందీ ట్యూషన్లు చెబుతానంటే, అందుకోసం 'రాష్ట్రభాష' పరీక్ష పాసవ్వాలి గానీ, రాహుల్ సాంకృత్యాయన్నీ, ప్రేమచంద్‌నీ చదివి హిందీ పాఠాలు చెబుతానంటే ఎలా? అని పెదవి విరిచారట. హోటల్లో చదువుకుంటే యజమాని ఒప్పుకోడు కాబట్టి రోడ్డుపక్కన కూర్చుని చదువుకున్నారు. అభ్యుదయ సాహిత్యాన్ని అధ్యయనం చేశారు. "గోర్కీ జీవితం, 'అమ్మ' నవలా నాకెంత ఇష్టమంటే కడుపుకి ఆపరేషన్ చేయించుకున్నపుడు దాన్ని తల కింద పెట్టుకుని పడుకున్నాను" అన్నారు. ఉద్యోగానికి ఎసరు వస్తుందని తెలిసి కూడా మేడే ప్రదర్శనలో పాల్గొన్నారు. అలా హోటల్లో పని కూడా పోయింది. రచనా వ్యాసంగంలోకి అడుగు పెట్టి 'కుక్క ఆత్మకథ', 'అంతా గమ్మత్తు', 'దిక్కు మొక్కు లేని జనం', 'ప్రజలు అజేయులు' వంటి నవలలు, 'సాహిత్య బాటసారి శారద' జీవిత చరిత్రా రాశారు. ప్రేమ్ చంద్, రాహుల్ సాంకృ త్యాయన్, కిషన్ చం దర్, యష్ పాల్, సరోజ్ దత్తాల రచనలను తెలుగు లోకి అనువదించారు. 'వెలుగురవ్వల జడి'లో తన అనుభవాలను వివరించారు.' 'ప్రభాత్' పత్రికకు సంపాదకులుగా ఉన్నారు. "ప్రతి జాతి జీవితంలోనూ ఒక సమయం వస్తుంది. అధికార మదాంధులూ, డబ్బు మదం కలవారూ, వారి పాలక యంత్రం, కాపలా కుక్కలూ %-% ప్రజల మీద దోపిడీ పీడనలను విస్తృతం చేసి జాతి మనుగడను%-% దుర్భరం చేస్తారు. అలాంటి సమయంలో ప్రజలకు బ్రతకడం కంటే పోరాడి చావడమూ, శాంతికంటే అలజడీ ప్రియాతి ప్రియమైన విషయాలుగా పరిణమిస్తాయి" అంటారు ఆలూరి తన ఆత్మకథ 'గమనా గమనం'లో. 1928 లో గుంటూరు జిల్లా కొండముది గ్రామంలో జన్మించిన ఆయన విరసం సభ్యుడిగా, రచయితగా, అనువాదకుడిగా, జీవితాన్ని అర్థవంతం చేసుకుని 2013 జూన్ 20 న తుదిశ్వాస విడిచారు.

# ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..



తొలిఅడుగు, బంగారం , వెండి ధరలు ఆల్‌టైమ్ గరిష్టంలో ట్రేడ్ అవుతున్నాయి. కొన్ని రోజుల క్రితం వరకు 95 వేలకు పైన ట్రేడ్ అయిన బంగారం ధర ఒక్కసారిగా పెరిగిపోయింది. భౌగోళికంగా ఉద్రిక్త పరిస్థితులే బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (జూన్ 16న) ఉదయం 6.00 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 1, 01, 670కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 93, 220కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే స్వల్పంగా తగ్గింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 01, 820కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 93, 340కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 01, 670కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 93, 190కి చేరింది. వెండి ధరలు కేజీకి రూ100 మేర తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

# పోస్టాఫీస్ స్కీమ్ అస్సలు మిస్సవ్వద్దు..




తొలిఅడుగు, పోస్ట్ ఆఫీస్ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో పనిచేస్తుంది. దాని కార్యకలాపాలపై ప్రభుత్వానికి ప్రత్యక్ష నియంత్రణ ఉంది. ఈ కారణంగానే పోస్ట్ ఆఫీసులో జమ చేసే ప్రతి పైసా పూర్తిగా సురక్షితం. మీరు మీ సతిమణితో కలిసి మీ పేరున పోస్ట్ ఆఫీస్ పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతా తెరవవచ్చు. ఇది మీకు రెట్టింపు వడ్డీ ప్రయోజనాలను అందిస్తుంది. ఒకరు తమ ఖాతాలో రూ. 1.5 లక్షల వరకు జమ చేయవచ్చు. అదే సమయంలో, ఒక ఆర్థిక సంవత్సరంలో సతిమణి పేరున రూ. 1.5 లక్షలు జమ చేయవచ్చు. ఈ రెండు ఖాతాలకూ వడ్డీ చెల్లిస్తారు. అయితే, మీరు పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్‌లో ఇలా చేస్తే ఎలాంటి లాభాలు పొందవచ్చు చూద్దాం.రిజర్వ్ బ్యాంక్ ఈ సంవత్సరం రెపో రేటును మొత్తం 0.50 శాతం తగ్గించింది. ఇది రెండుసార్లు తగ్గింది. రిజర్వ్ బ్యాంక్ మొదట ఫిబ్రవరిలో రెపో రేటును 0.25 శాతం, ఆపై ఏప్రిల్‌లో 0.25 శాతం తగ్గించింది. దాని తర్వాత, రెపో రేటు ఇప్పుడు 6.50 శాతం నుంచి 6.00 శాతానికి తగ్గింది. రిజర్వ్ బ్యాంక్ రెపో రేటును తగ్గించిన తర్వాత, అన్ని బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను తగ్గించాయి. అయినప్పటికీ, పోస్ట్ ఆఫీస్ ఇప్పటికీ తన వినియోగదారులకు మునుపటి వడ్డీనే ఇస్తోంది. బ్యాంకులు, పోస్ట్ ఆఫీసులలో అమలులో ఉన్న చిన్న పొదుపు పథకాల వడ్డీ రేటును కేంద్ర ప్రభుత్వం 3 నెలలకు ఒకసారి మారుస్తుంది.

కాబట్టి, ఒకరు తమ సతిమణి పేరున పోస్ట్ ఆఫీసులో 2 సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో రూ. 2 లక్షలు జమ చేస్తే, ముగింపులో ఎంత డబ్బు పొందగలరో పరిశీలిద్దాం. పోస్ట్ ఆఫీస్ ఎఫ్‌డిని నిజానికి టిడి (టైమ్ డిపాజిట్) అని పిలుస్తారు. పోస్ట్ ఆఫీస్ టిడి అనేది ఎఫ్‌డి వంటిది. దీనిలో ఒక నిర్దిష్ట కాలం తర్వాత స్థిరమైన ఆదాయం పొందవచ్చు.

పోస్టాఫీస్ వడ్డీ విధానం..

పోస్ట్ ఆఫీస్ తన వినియోగదారులకు టిడి (టైమ్ డిపాజిట్) ఖాతాలపై 6.9 శాతం నుంచి 7.5 శాతం వరకు వడ్డీ ఇస్తోంది. పోస్ట్ ఆఫీస్ 1 సంవత్సర టిడికి 6.90 శాతం, 2 సంవత్సరాల టిడికి 7.0 శాతం, 3 సంవత్సరాల టిడికి 7.1 శాతం, 5 సంవత్సరాల టిడికి 7.5 శాతం వడ్డీని అందిస్తోంది. పోస్ట్ ఆఫీస్ తన వినియోగదారులందరికీ సమాన వడ్డీని అందిస్తుంది.

పెట్టుబడిపై వచ్చే లాభం..

మీ సతిమణి పేరున 2 సంవత్సరాల టిడి పథకంలో మీరు రూ. 2 లక్షలు పెట్టుబడి పెడితే, ముగింపులో మొత్తం రూ. 2,29,776 మీ సతిమణి ఖాతాలో జమ అవుతుంది. జమ చేసిన రూ. 2,00,000 కాకుండా, దీనిలో రూ. 29,776 గ్యారెంటీగా వచ్చే స్థిర వడ్డీ కూడా ఉంటుంది. పోస్ట్ ఆఫీస్ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో పని చేస్తుంది. దాని కార్యకలాపాలపై ప్రభుత్వానికి ప్రత్యక్ష నియంత్రణ ఉంది. ఈ కారణంగానే పోస్ట్ ఆఫీసులో జమ చేసే ప్రతి పైసా పూర్తిగా సురక్షితం.

# జనం ఎక్కువగా ఖర్చు చేసేది వాటి కోసమా..



తొలిఅడుగు, ఉరుకులు పరుగుల జీవితం.. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు జంక్ ఫుడ్ ఎక్కువగా తింటున్నారు. ఇటు పట్టణాలు, పల్లెల్లో కూడా కూల్ డ్రింక్స్, ప్యాకేజ్ ఫుడ్, ఇతర జంక్ ఫుడ్ కోసం ప్రతి నెల ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఒక్కో వ్యక్తి నెలలో చేసిన ఖర్చులపై తాజాగా కేంద్రం ఎకనామిక్ సర్వే రిపోర్ట్ ను విడుదల చేసింది. ఆ రిపోర్టులో పల్లెల్లో, పట్టణాల్లో సగటు మనిషి నెల ఖర్చు ఎలా ఉంది అనే దానిపై ఈ అధ్యయనం జరిగింది.. ఆ రిపోర్ట్ ఎలా ఉంది.. ఏమని చెప్పింది.. ఈ వివరాలను తెలుసుకోండి.. పల్లె ప్రాంతాల్లో ఒక్కో వ్యక్తి నెలకు సగటున 5435 రూపాయలు ఖర్చు చేయగా%"% అదే పట్టణంలో దాదాపు 8978 ఖర్చు చేస్తున్నట్టు సర్వేలో వెల్లడైంది. అయితే 2022 -23 లో పల్లెల్లో సగటు ఖర్చు 4802 రూపాయలకు పైగా ఉండగా.. అది పట్టణంలో 8158గా ఉంది. మామూలుగా సిటీ లాంటి ప్రాంతాల్లో కూల్ డ్రింక్స్, జంక్ ఫుడ్ లాంటి పదార్థాల వినియోగం ఎక్కువగా ఉంటుంది. కానీ ఇప్పుడు ఇదే ట్రెండు గ్రామాలకు కూడా విస్తరించింది. గ్రామాలు %-% పట్టణాలు %-% నగరాలు అని తేడా లేకుండా ఎక్కువగా జంక్ ఫుడ్ పైనే ఖర్చు చేస్తున్నారని అధ్యయనం తెలిపింది. సిటీలో ఒక్కో వ్యక్తి సగటున జంక్ ఫుడ్ కోసం వెయ్యి రూపాయలకు పైగానే ఖర్చు చేస్తున్నారు. అది మొత్తం ఖర్చులో 12 శాతంగా ఉంది. మరి పల్లెల్లో ఒక్కో వ్యక్తి ఈ జంక్ ఫుడ్ కోసం దాదాపు రూ.500 రూపాయల వరకు ఖర్చు చేస్తున్నారు.. ఇది మొత్తం ఖర్చులో 9% గా ఉంది. పట్టణంలో జంక్ ఫుడ్ తర్వాత ఎక్కువ ఖర్చు ఇంటి రెంట్ కోసం ఖర్చు చేస్తుండగా.. గ్రామాల్లో మొత్తం ప్రయాణాల కోసం ఖర్చు చేస్తున్నారు. ప్రయాణాల తర్వాత గ్రామీణ ప్రజలు మందు, సిగరెట్, అంటే హానికరక పదార్థాలపైనే ఎక్కువ మొత్తంలో ఖర్చు చేస్తున్నారు. సగటున ఒక్కో వ్యక్తి వాటిపై దాదాపు 400 రూపాయల వరకు ఖర్చు చేస్తుండటం ఆందోళన కలిగించే విషయం. గ్రామాలతో పోలిస్తే పట్టణాల్లో పొగాకు మందుపై దాదాపు 300 రూపాయల వరకు ఖర్చు చేస్తున్నారని అధ్యయనం పేర్కొంది.

# ఈ కూరగాయను తక్కువ అంచనా వేయకండి..



తొలిఅడుగు, రోజువారీ ఆహారంలో మనం ఎన్నో కూరగాయలు వాడుతాం. కానీ కొన్ని సార్లు వంకాయను తినం.. ఎందుకంటే దాని రుచి నచ్చదని అంటాం. కానీ మనం దీన్ని పూర్తిగా తినకపోవడం ఆరోగ్యానికి ఉపయోగపడే గొప్ప ఔషధాన్ని దూరం చేసుకున్నట్లే అవుతుంది. వంకాయలో ఫైటోన్యూట్రియంట్స్ అనే రసాయనాలు మెదడు పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇవి మెదడులోని నర కణాల మధ్య సంబంధాన్ని బలోపేతం చేస్తాయి. దాని వల్ల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. మతిమరుపు తగ్గుతుంది. ఇందులో ఐరన్, కాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల రోజూ తింటే ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ ఎముకల బలం తగ్గకుండా ఉండాలంటే వంకాయ మంచి సహాయం చేస్తుంది. వంకాయలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, మాంగనీస్ శరీరంలోని కణాలను రక్షించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి కాపాడి.. క్యాన్సర్ కణాలు పెరగకుండా నియంత్రిస్తాయి. వంకాయలో ఐరన్ ఉండటం వల్ల రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయిని పెంచే అవకాశం ఉంటుంది. దీన్ని తరచుగా ఆహారంలో చేర్చడం ద్వారా రక్తహీనత (ఎనిమియా) సమస్యలను తగ్గించవచ్చు. నీరసంగా, అలసటతో ఉన్నవారికి ఇది చాలా ప్రయోజనకరం. డయాబెటిస్ ఉన్నవారు కూడా వంకాయ తినవచ్చు. ఇందులో ఉండే పాలిఫినాల్స్ రక్తంలో గ్లూకోజ్ శాతం తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా ఇది తోడ్పడుతుంది. వంకాయలో ఎక్కువగా ఉండే ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలిగిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. ఫలితంగా శరీర బరువు అదుపులో ఉంటుంది. ఆయుర్వేద నిపుణుల మాటల ప్రకారం.. వంకాయ నిద్రలేమి లాంటి సమస్యలకు సహజ చికిత్సగా ఉపయోగపడుతుంది. ఇది శరీరంలోని అధిక వేడిని తగ్గించి, తల నొప్పి, మలబద్ధకం, గొంతులో గరగర, వాంతులు, శరీరంలో వాపులు, వాత రోగాలకు ఉపశమనం ఇస్తుంది. మొదటి దశలో ఉన్న కిడ్నీ రాళ్లను కరిగించే గుణం కూడా దీనిలో ఉంది. ఈ కూరగాయను మీరు ఇష్టపడకపోయినా.. దీని ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం విస్మరించలేనివి. రోజూ వంకాయను తక్కువ మోతాదులో ఆహారంలో చేర్చడం ద్వారా మన ఆరోగ్యాన్ని చాలా మెరుగుపరుచుకోవచ్చు.

# ఈ సీడ్స్ తింటున్నారా..? జర జాగ్రత్త.. వీటితో సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉన్నాయి..!



తొలిఅడుగు, బూడిదగుమ్మడి విత్తనాల్లో ఎక్కువ ఫైబర్ ఉంటుంది. దీన్ని ఎక్కువగా తీసుకుంటే కొంతమందికి జీర్ణ సమస్యలు వస్తాయి. తక్కువ మోతాదులో తీసుకుంటే ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. కానీ ఎక్కువ తింటే కడుపు నొప్పి, గ్యాస్ సమస్యలు, మలబద్ధకం, డయేరియా లాంటివి రావచ్చు. ఈ విత్తనాల్లో మంచి కొవ్వులు ఉన్నా వాటిలో కేలరీలు ఎక్కువగానే ఉంటాయి. ప్రతి రోజు ఎక్కువ మోతాదులో తీసుకుంటే బరువు పెరిగే అవకాశాలు ఉంటాయి. బరువు అదుపులో ఉంచుకోవాలంటే వీటిని తక్కువగా మాత్రమే తీసుకోవాలి. తిన్న తర్వాత వ్యాయామం చేయడం తప్పనిసరి. కొంతమందికి విత్తనాలు, నట్‌లు లాంటి వాటికి సహజంగానే అలర్జీ ఉంటుంది. అలాంటి వారు బూడిదగుమ్మడి విత్తనాలు తీసుకున్నప్పుడు గొంతు దురద, తలనొప్పి, తుమ్ములు, దగ్గు, చర్మంపై దద్దుర్లు లాంటి లక్షణాలు కనిపించవచ్చు. అలాంటి వారు తినే ముందు డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది. బూడిదగుమ్మడి విత్తనాల్లో మెగ్నీషియం ఎక్కువగా ఉంటుంది. అందుకే హై బీపీ ఉన్నవారికి ఇవి మంచివి. కానీ లో బీపీ ఉన్నవారు వీటిని ఎక్కువగా తీసుకుంటే రక్తపోటు మరింతగా తగ్గే ప్రమాదం ఉంది. కాబట్టి అలాంటి వారు తీసుకునే మోతాదుపై జాగ్రత్తగా ఉండాలి. చిన్నపిల్లల జీర్ణ వ్యవస్థ బలహీనంగా ఉంటుంది. అందుకే ఎక్కువ పీచు పదార్థాలు వారికి కడుపు నొప్పి, అజీర్ణం లాంటి సమస్యలు కలిగించవచ్చు. అలాగే విత్తనాలు గొంతులో ఇరుక్కునే అవకాశం కూడా ఉంది. కాబట్టి వీటిని నేరుగా ఇవ్వకూడదు. వాటిని పొడి చేసి పాలల్లో కలిపి ఇవ్వవచ్చు. ఈ విత్తనాలను వేయించి పొడి రూపంలో తీసుకోవడం మంచిది. రోజుకు ఒక స్పూన్ మోతాదులో తీసుకుంటే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. చిన్నపిల్లలకు అర స్పూన్ కంటే ఎక్కువ ఇవ్వకూడదు. వీటిని పెరుగు లాంటి ఆహారాల్లో కలిపి తీసుకుంటే మేలు. బూడిదగుమ్మడి విత్తనాల్లో చాలా పోషకాలు ఉన్నా.. వాటిని ఎక్కువగా తీసుకుంటే పైన చెప్పిన లక్షణాలు వస్తాయి. పూర్తిగా మానేయడం కంటే తక్కువ మోతాదులో జాగ్రత్తగా తీసుకోవడమే మంచిది. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే మితంగా తినడమే ముఖ్యం.

# పిల్లలకు చిన్నప్పటి నుంచే ఈ అలవాట్లు నేర్పితే..



తొలిఅడుగు, పిల్లలతో తరచుగా మాట్లాడటం వల్ల వారిలో నమ్మకం పెరుగుతుంది. వారు ఏ సమస్యతో బాధపడుతున్నా మీతో పంచుకోగలగాలి. ఎలాంటి విమర్శలు లేకుండా వారి మాటలు వినడం, తమ మనసులోని భావాలు చెప్పడానికి అవకాశం ఇవ్వడం వారి మానసిక ధైర్యాన్ని పెంచుతుంది. చిన్న వయసులోనే ఈ అలవాటు వారిని జీవితాంతం ధైర్యంగా ఉంచుతుంది. పిల్లలకు రోజూ కొన్ని నిమిషాలు ధ్యానం, శ్వాస పద్ధతులు నేర్పడం వల్ల వారు తమ మనసును అదుపు చేసుకోవడం, ఒత్తిడిని ఎదుర్కోవడం నేర్చుకుంటారు. ఇవి పరీక్షల సమయంలో మానసిక స్థైర్యాన్ని ఇస్తాయి. అలాగే వారి దృష్టి శక్తి మెరుగుపడటానికి.. చదువుపై ఏకాగ్రత పెరగడానికి చాలా ఉపయోగపడతాయి. పిల్లలు ఇతరుల భావాలను అర్థం చేసుకోగలగాలి. ఒకరిపై దయ చూపడం, తప్పులు ఒప్పుకోవడం, బాధను అర్థం చేసుకోవడం లాంటి లక్షణాలు వారికి చిన్నప్పుడే అలవాటు చేయాలి. ఇవి వారి భావోద్వేగ తెలివితేటలను మెరుగుపరుస్తాయి. తమను తాము విశ్లేషించుకునే అలవాటు వారికి మంచి బంధాలను ఏర్పరచుకోవడానికి సహాయపడుతుంది. ఈ రోజుల్లో పిల్లలు డిజిటల్ ప్రపంచానికి చాలా దగ్గరగా ఉంటున్నారు. అయితే దీన్ని సరైన విధంగా ఉపయోగించుకుంటే వారికి ప్రయోజనం కలుగుతుంది. వారికి మొబైల్, ల్యాప్ టాప్ వాడే నియమాలు నేర్పాలి. చదువు, కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడం లాంటి మంచి పనులకే టెక్నాలజీ వాడేలా ప్రోత్సహించాలి. స్క్రీన్ టైమ్ కు ఒక పరిమితి పెట్టడం చాలా అవసరం. ప్రతి పిల్లవాడిలో ఏదో ఒక ప్రత్యేక ప్రతిభ ఉంటుంది. అది పాటలు పాడటం కావొచ్చు, బొమ్మలు వేయడం కావొచ్చు, ఆటలు కావొచ్చు. పిల్లల ఆసక్తి ఏదైతే ఉందో అందులో నైపుణ్యం పెరిగేలా వారిని ప్రోత్సహించాలి. అవసరమైతే ప్రొఫెషనల్ క్లాసుల్లో చేర్పించి వారిని మరింత మెరుగుపరచాలి. ఇది పిల్లలలో స్వయంప్రేరణను పెంచడమే కాకుండా.. జీవితంలో ముందుకు వెళ్లడానికి ధైర్యాన్ని ఇస్తుంది. పిల్లలు బలంగా, సురక్షితంగా, విజయవంతంగా ఎదగాలంటే ఈ అంశాలు చాలా ముఖ్యం. తల్లిదండ్రులుగా మనం సరైన మార్గం చూపిస్తే పిల్లలు భవిష్యత్తులో ఏ ఒత్తిడినైనా అధిగమించి గొప్ప వ్యక్తులుగా ఎదుగుతారు. ప్రేమ, సహనం, సరైన మార్గదర్శకత్వంతో వారి ప్రయాణానికి బలంగా నిలబడండి.

# ఇలా చేస్తే మీ ఇంట్లో బల్లులు పరార్..

తొలిఅడుగు, వేసవి కాలంలో చిన్న కీటకాల భయం చాలా పెరుగుతుంది. ముఖ్యంగా ఇంటి లోపల వీటి బెడద చాలా ఉంటుంది. ఇవి ఒక్క కాలంలోనే కాదు అన్ని కాలాల్లో ప్రతి ఇంట్లో పెద్ద సమస్యగా మారుతున్నాయి. ఎన్ని ప్రయత్నాలు చేసినా ఈ బల్లుల సమస్య తీరడం లేదు. అవి మురికిగా కనిపించడమే కాకుండా, పరిశుభ్రతకు సంబంధించిన ప్రమాదాలను కూడా పెంచుతాయి. అదే సమయంలో చాలా మంది బల్లులకు భయపడతారు. వారు వాటిని తరిమికొట్టడానికి అన్ని రకాల ఖరీదైన స్ప్రేలు, పురుగుమందుల కోసం వెతకడం ప్రారంభిస్తారు. అయితే, మీరు దీని కోసం కొన్ని సహజ పద్ధతులను కూడా ప్రయత్నించవచ్చు. అలాంటి ఒక పద్ధతి ఇంటర్నెట్‌లో చాలా వైరల్ అవుతోంది. దాని గురించి తెలుసుకుందాం.

ఈ వైరల్ వీడియో ఏమిటి?


బల్లులను వదిలించుకునే ఈ పద్ధతిని 'చందా మరియు ఫ్యామిలీ వ్లాగ్స్' అనే ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో షేర్ చేశారు. దీని కోసం మీకు కేవలం 3 అంశాలు మాత్రమే అవసరం. వీటిని పాటిస్తే బల్లులు ఉండవంటున్నారు. ముందుగా కాటన్ తో చిన్న బంతులను తయారు చేయండి. ఈ బంతులను ఉల్లిపాయ రసంలో ముంచి, ఆపై వాటిని సేఫ్టీ పిన్‌పై దారం వేయండి. ఇప్పుడు మీరు పిన్‌లను బల్లులు ఎక్కువగా వచ్చే ప్రదేశాలలో ఉంచాలి. ఉదాహరణకు మీరు వంటగది మూలలో ఒక చిన్న మేకును ఉంచి పిన్‌ను వేలాడదీయవచ్చు. సేఫ్టీ పిన్‌ను అల్మారా దగ్గర ఉంచండి. మీరు ఈ పిన్‌లను కిటికీ గుమ్మము మీద లేదా తలుపు పైన కూడా వేలాడదీయవచ్చు.

బల్లులు ఎలా పోతాయి?

బల్లులు ఉల్లిపాయల ఘాటైన వాసనను అస్సలు ఇష్టపడవు. ఈ వాసన తాకిన వెంటనే, అవి అక్కడి నుండి పారిపోతాయి. ఈ నివారణ ఎలాంటి హానికరం కాదు.. అలాగే విషపూరితం కాదు. ఉల్లిపాయలలో ఉండే సల్ఫర్, బలమైన వాసన కారణంగా బల్లులు ఇంటి నుండి బయటకు పారిపోతాయి. మీరు కూడా బల్లులతో ఇబ్బంది పడుతుంటే ఖచ్చితంగా ఈ ఉల్లిపాయ నివారణను ప్రయత్నించండి



# బెడ్ రూమ్ లో ఉండే ఈ 3 వస్తువులు ఆరోగ్యానికి ప్రమాదం కలిగిస్తాయట..!



తొలిఅడుగు, చాలా మంది దిండ్లు పాతబడినా అలాగే వాడుతూ ఉంటారు. కానీ ఇవి నెమ్మదిగా మీకు సమస్యలు తెచ్చిపెడుతాయి. ఎందుకంటే దిండ్లలో కాలక్రమేణా ధూళి, చెమట, చర్మం నుంచి వచ్చే సూక్ష్మమైన పొడి లాంటివి చేరిపోతాయి. ఇవి అలర్జీలు, చర్మ సమస్యలు, శ్వాసకోశ ఇబ్బందులకు కారణమవుతాయి. అంతేకాకుండా మంచి నిద్రకు కూడా ఆటంకం కలుగుతుంది. కాబట్టి ప్రతి 1.5 నుంచి 2 సంవత్సరాలకు ఒకసారి కొత్త దిండు తీసుకోవడం మంచిది. అలాగే దిండు కవర్లను వారానికి ఒకసారి శుభ్రం చేయడం అవసరం. చాలా మందికి గదిలో మంచి వాసన రావాలని ఎయిర్ ఫ్రెషనర్లను ఎక్కువగా వాడుతుంటారు. కానీ ఈ వాసన ఆరోగ్యానికి మంచిది కాదనే విషయం చాలా మందికి తెలియదు. ఎందుకంటే ఈ ఎయిర్ ఫ్రెషనర్లలో థాలేట్స్, బెంజీన్ లాంటి హానికరమైన రసాయనాలు ఉంటాయి. ఇవి శ్వాస సమస్యలు, హార్మోన్ల గందరగోళాలు, కొన్నిసార్లు ప్రత్యుత్పత్తి వ్యవస్థపైనా చెడు ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా చిన్న పిల్లలున్న ఇంట్లో ఇవి ఎక్కువ ప్రమాదం. సహజంగా మంచి వాసన ఇవ్వగల లెవెండర్, లెమన్ లేదా పుదీనా ఎసెన్షియల్ ఆయిల్స్ ను డిఫ్యూజర్ లో వాడటం మంచి ఎంపిక. అలాగే రోజూ గది కిటికీలు తలుపులు తెరిచి ఉంచితే గాలి మారడం వల్ల గదిలో స్వచ్ఛత పెరుగుతుంది. పరుపులు ఎక్కువ కాలం వాడినప్పుడు అవి తేమ, ధూళి, సూక్ష్మజీవులు లాంటి వాటితో నిండి ఉంటాయి. దీని వల్ల అలర్జీలు, దద్దుర్లు, శ్వాస సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. పాత పరుపులు శరీరాన్ని సరైన స్థితిలో ఉంచలేకపోవడం వల్ల నిద్ర సమయంలో నడుము, మెడ నొప్పులు రావచ్చు. నెమ్మదిగా నిద్ర నాణ్యత తగ్గుతుంది. వైద్యులు చెప్పిన ప్రకారం.. పరుపులను 7 నుంచి 10 సంవత్సరాల మధ్య తప్పనిసరిగా మార్చాలి. అలాగే ప్రతి 6 నెలలకు వాటిని తిప్పడం.. తడి ఆవిరి లాంటివి తగలకుండా చూసుకోవడం కూడా ముఖ్యం. మన శరీరానికి మంచి నిద్ర చాలా అవసరం. కానీ మనం పట్టించుకోని ఈ చిన్న చిన్న విషయాలు మన ఆరోగ్యాన్ని నెమ్మదిగా పాడు చేస్తుంటాయి. పడకగదిలో ఉన్న వస్తువులను పరిశీలించి అవసరమైన మార్పులు చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించవచ్చు. ముఖ్యంగా పాతబడ్డ వస్తువులు, రసాయనాలు ఉన్న సువాసనలు వాడకుండా ఉండటం, గాలి బాగా వచ్చేలా చూసుకోవడం వల్ల నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# ఉన్నతమైన విజయాలను ఆస్వాదిస్తున్నా' సమంత




తొలిఅడుగు, కీర్తిప్రతిష్టలకు అతీతంగా.. స్వేచ్ఛగా జీవితాన్ని గడపటమే నిజమైన విజయమని చెప్పింది అగ్ర కథానాయిక సమంత. గత రెండేళ్లుగా తాను నటించిన సినిమాలు రాలేదని, ఈ సంధికాలంలో తానెంతో పరిణితి సాధించానని పేర్కొంది. తాజా ఇంటర్వ్యూలో ఈ భామ పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. జీవితం తాలూకు ఒకే వృత్తానికి పరిమితం కాకుండా స్వేచ్ఛగా వృద్ధిలోకి రావడం, పరిణితి సాధించడం అన్నింటికంటే ముఖ్యమని చెప్పుకొచ్చింది. 'ఖుషి' తర్వాత సమంత ప్రధాన పాత్రలో నటించిన చిత్రమేది విడుదల కాలేదు. ఆమె నిర్మించిన 'శుభం' చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చిన విషయం తెలిసిందే. ఇందులో సమంత అతిథి పాత్రలో కనిపించింది. ఈ నేపథ్యంలో రెండేళ్ల విరామం తీసుకోవడానికి గల కారణాలను సమంత వివరించింది. ఇప్పుడు నాకు విజయాలు లేవని చాలా మంది భావిస్తున్నారు కావొచ్చు. కానీ గతంలో కంటే ఇప్పుడే నేను బాగున్నా. ప్రతీ రోజు ఉత్సాహంగా నిద్రలేస్తున్నా. జీవితాశయం దిశగా స్పష్టంగా ఆలోచిస్తున్నా. ఓ రకంగా చెప్పాలంటే ఇప్పుడే నేను ఉన్నతమైన విజయాలను ఆస్వాదిస్తున్నా' అని సమంత చెప్పింది. ప్రస్తుతం స్వీయనిర్మాణంలో సమంత 'మా ఇంటి బంగారం' అనే చిత్రంలో నటిస్తున్నది. హిందీలో 'రక్త్ బ్రహ్మాండ్' సిరీస్‌తో ముందుకురానుంది.




తొలిఅడుగు, ప్రజా యుద్ధనౌక గద్దర్ పేరుతో తెలంగాణ ప్రభుత్వం సినీ అవార్డుల ప్రదానోత్సవాన్ని హైదరాబాద్ హైటెక్స్‌లో శనివారం నాడు గ్రాండ్‌గా నిర్వహించింది. సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్టుగా అటెండ్ అయిన ఈ వేడుకల్లో అవార్డులకు ఎంపికైన నటీనటులతో పాటు టాలీవుడ్‌కి చెందిన అనేకమంది సెలబ్రిటీలు తళుక్కున మెరిశారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, రాష్ట్ర ప్రభుత్వం కలిసి నిర్వహించిన ఈ వేడుకల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన సినిమాలు, నటీనటులు, సాంకేతిక నిపుణులకు పురస్కారాలు అందజేశారు. ప్రశంసా పత్రంతో పాటు క్యాష్ ప్రైజ్ ను కూడా అందించారు. దాదాపు 14 ఏళ్ల తర్వాత జరిగిన ఈ ఈవెంట్‌తో టాలీవుడ్‌లో సందడి వాతావరణం నెలకొంది. అయితే తెలంగాణలో జరిగినట్లే, ఏపీలో కూడా ఫిల్మ్ అవార్డుల వేడుకను అక్కడి ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో టాలీవుడ్‌కు చెందిన నటీనటులు, దర్శకనిర్మాతలు, సాంకేతిక నిపుణులకు బడా నిర్మాత దిల్ రాజు విజ్ఞప్తి చేశారు. అందరికీ చెబుతున్నా.. గుర్తు పెట్టుకోండి అవార్డులు వచ్చినవాళ్లు స్వయంగా ఫంక్షన్‌కు వచ్చి స్వీకరించాలని దిల్ రాజు కోరారు. ఏ స్టేట్ అయినా, షూటింగ్స్‌లో ఎంత బిజీగా ఉన్నా రావాల్సిందేనన్నారు ఆయన. ప్రభుత్వంతో కలిసి నడవాల్సిన బాధ్యత సినీ ఇండస్ట్రీలో ఉన్నవాళ్లందరిపై ఉందని, ఈ విషయాన్ని అందరు అర్థం చేసుకోవాలన్నారు చైర్మన్. అయితే తెలంగాణ సర్కార్ వైభవోపేతంగా నిర్వహించిన గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ ఫంక్షన్‌కు అవార్డులు వచ్చిన కొందరు నటీనటులు, డైరెక్టర్లు, నిర్మాతలు, సాంకేతిక నిపుణులు హాజరు కాలేదు. తమకు వచ్చిన అవార్డులను కూడా స్వీకరించలేదు. దీన్ని దృష్టిలో పెట్టుకునే దిల్ రాజు ఈ విజ్ఞప్తి చేసి ఉంటారని టాలీవుడ్ వర్గాలు భావిస్తున్నాయి. భవిష్యత్తులో ఏపీలో జరగబోయే సినీ అవార్డుల ఫంక్షన్‌కు కూడా వాళ్లు డుమ్మా కొట్టకుండా ఉండేందుకు ఆయన ఈ కామెంట్లు చేశారని భావిస్తున్నారు.

**ఎంత బిజీగా ఉన్నా రావాల్సిందే...**



## ప్రభాస్ ఈజ్ బ్యాక్.... ది రాజా సాబ్ టీజర్ విడుదల..




తొలిఅడుగు, రెబల్ స్టార్ ప్రభాస్ 'సలార్', 'కల్కి 2898 ఏడీ' సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్న తర్వాత మారుతి దర్శకత్వంలో ది రాజా సాబ్ చిత్రం మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ఈ చిత్రంతో వింటేజ్ ప్రభాస్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తామని దర్శకుడు మారుతి చాలా బలంగా చెబుతున్నారు. 'ది రాజా సాబ్' నుంచి ఇప్పటి వరకు విడుదలైన స్టిల్స్ చూస్తే అభిమానుల్లో కూడా నమ్మకం బలపడింది. ది రాజా సాబ్ చిత్రం రొమాంటిక్ హారర్ కామెడీ జానర్‌లో రూపొందుతోంది. ప్రభాస్ ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిధి కుమార్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. దాదాపు చిత్ర షూటింగ్ పూర్తైనట్టు తెలుస్తుండగా, ఈ మూవీని డిసెంబర్ 5, 2025న విడుదల చేయనున్నట్టు కొద్ది రోజుల క్రితం ప్రకటించారు మేకర్స్ . ఇక చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా కొద్ది సేపటి క్రితం టీజర్ విడుదల చేశారు. ఇది ఫ్యాన్స్ అంచనాలని రెట్టింపు చేసింది. వింటేజ్ ప్రభాస్ ఈజ్ బ్యాక్ అని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.ఇక ఇప్పటి నుండి ఇండియా అంతా 'రాజా సాబ్' మ్యాడ్‌నెస్ చూస్తుంది. ప్రేక్షకులు అందరికీ ఒక విజువల్ ఫీస్ట్. టీజర్ మాత్రం చితక్కొట్టేసింది. ఇన్నాళ్లు వెయిట్ చేసిన దానికి మంచి ప్రతిఫలం దక్కిందని నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు.ఫ్యాన్స్ ప్రభాస్ ను ఎలా చూడాలనుకుంటున్నారో మారుతి ప్రభాస్ ను అలా చూపించారు. ట్రైలర్లో చివరి షాట్, డైలాగ్ మాత్రం అందరికీ నచ్చేలా ఉంది.148 సెకన్ల నిడివి ఉన్న ఈ రాజా సాబ్ టీజర్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ముగ్గురు హీరోయిన్ల గ్లామర్, వారితో ప్రభాస్ చేసిన సీన్లు, కామెడీ, రొమాంటిక్ ట్రాక్ అదిరిపోయింది. ఇక సంజయ్ దత్ వింత గెటప్స్, ఆ రాజ మహల్ చుట్టూ జరిగే కథ, హారర్ ఎలిమెంట్స్ అదిరిపోయాయి అనే చెప్పాలి. వీఎఫ్ఎక్స్ కూడా బాగుంది. ఈ టీజర్‌ను అధికారికంగా విడుదల చేయకముందే ఆన్‌లైన్‌లో లీక్ కావడం, మేకర్స్‌కు ఆందోళన కలిగించింది. లీక్ అయిన కంటెంట్‌ను షేర్ చేసే అకౌంట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరికలు జారీ చేశారు. ప్రభాస్ అభిమానులు ఈ చిత్రంపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం ఐదు భాషల్లో వరల్డ్ వైడ్ గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా భారీ హవేలీ సెట్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.



# మనసులో మాట చెప్పిన అందాల తార స్నేహ..

తొలిఅడుగు, స్నేహ.. తెలుగు తమిళ్ భాషల్లో సినిమాలు చేసి ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. స్నేహను ఇష్టపడని వారు ఎవరూ ఉండరు అనడంలో అతిశయోక్తి లేదు. స్నేహ అసలు పేరు సుహాసిని. తెలుగులో ఈ భామ ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించింది వాటిలో సంక్రాంతి, రాధాగోపాళం, శ్రీరామదాసు వంటి క్లాసిక్ హిట్స్ కూడా ఉన్నాయి. స్నేహ తెలుగులో తొలివలపు అనే సినిమాతో పరిచయం అయ్యింది. ఈ సినిమాలో గోపిచంద్ హీరోగా నటించాడు. ఆతర్వాత ప్రియమైన నీకు సినిమా సూపర్ హిట్ గా నిలిచింది ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది ఈ భామ. తెలుగుతో పాటు తమిళ్ లోనూ నటించి మెప్పించింది. చూడచక్కని రూపంతో పాటు అద్భుతమైన నటనతోనూ ఆకట్టుంది స్నేహ. తెలుగులో వరుసగా హనుమాన్ జంక్షన్, శ్రీరామదాసు, మహారథి,మధుమాసం, సంక్రాంతి, వెంకీ,ఏవండోయ్ శ్రీవారు, పాండురంగడు లాంటి సినిమాల్లో నటించి ఆకట్టుకుంది. ఆతర్వాత స్నేహ ఈ మధ్యకాలంలో సహాయక పాత్రల్లో నటిస్తుంది. అల్లు అర్జున్ హీరోగా నటించిన సత్యమూర్తి, రామ్ చరణ్ హీరోగా చేసిన వినయ విధయ రామ సినిమాల్లో సహయక పాత్రల్లో మెరిసింది స్నేహ. కాగా రీసెంట్ గా దళపతి విజయ్ హీరోగా నటించిన గోట్ సినిమాలో ఆయన భార్యగా చేసి ఆకట్టుకుంది. స్నేహ తమిళ్ లోనూ చాలా మంది స్టార్ హీరోలతో సినిమాలు చేసింది. విజయ్, అజిత్, కమల్, సూర్య, ప్రశాంత్, ధనుష్ లతో నటించింది. ముఖ్యంగా దళపతి విజయ్, అజిత్ లతో ఆమె సూపర్ హిట్ సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన ఫేవరెట్ హీరో ఎవరు అనేదానికి సమాధానం చెప్పారు. స్నేహ మాట్లాడుతూ.. తనకు అజిత్ అంటే ఇష్టమని అన్నారు. ఇక స్నేహ ప్రస్తుతం ఆచితూచి సినిమాలు చేస్తున్నారు. నటనకు ప్రదాన్యత పాత్రలను ఎంచుకుంటున్నారు స్నేహ. అలాగే సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే స్నేహ రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటున్నారు.

# 4 మ్యాచ్‌ల్లోనే 100 సిక్సర్లు.. 2025లో కొత్త చరిత్ర సృష్టిస్తుందో లేదో చూడాలి.




తొలిఅడుగు, అమెరికాలో జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ 20 టోర్నమెంట్‌లో బ్యాట్స్‌మెన్ ప్రతిభ కొనసాగుతోంది. 6 జట్ల మధ్య జరిగిన ఈ పోరులో మొదటి 4 మ్యాచ్‌లు సిక్సర్ల వర్షం కురిపించాయి. ఫిన్ అలెన్ కేవలం 2 మ్యాచ్‌ల్లోనే 23 సిక్సర్లతో ప్రత్యేకంగా ఆకట్టుకున్నాడు. అమెరికాలో జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో సిక్సర్ల వర్షం కురుస్తోంది. ఫలితంగా, కేవలం 4 మ్యాచ్‌లు ముగిసే సమయానికి 100 సిక్స్‌ల మార్కును దాటారు. అంటే మొదటి 4 మ్యాచ్‌ల్లోనే బ్యాటర్లు వందకు పైగా సిక్సర్లు కొట్టారని అర్థం. ఈ విధంగా, అత్యధిక సిక్సర్లు బాదిన టాప్ బ్యాట్స్‌మన్ శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్ ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ ఫిన్ అల్లెన్. 2 ఇన్నింగ్స్‌లలో బ్యాటింగ్ చేసిన అల్లెన్ ఇప్పటివరకు 23 సిక్సర్లు బాదాడు. జాబితాలో రెండవ స్థానంలో శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్ యువ బ్యాట్స్‌మన్ జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ ఉన్నాడు. మూడవ స్థానంలో బ్యాటింగ్ చేస్తున్న జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ 2 ఇన్నింగ్స్‌లలో మొత్తం 11 సిక్సర్లు కొట్టాడు. అదేవిధంగా, వాషింగ్టన్ ఫ్రీడమ్ జట్టు తరపున ఆడుతున్న న్యూజిలాండ్ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ రచిన్ రవీంద్ర కూడా అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శనను ప్రదర్శించాడు. ఈ జాబితాలో రాచిన్ రవీంద్ర మూడవ స్థానంలో ఉన్నాడు. 2 ఇన్నింగ్స్‌లలో మొత్తం 9 సిక్సర్లు కొట్టాడు. టెక్సాస్ సూపర్ కింగ్స్ ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ డెవాన్ కాన్వే 6 సిక్సర్లు బాదగా, వాషింగ్టన్ ఫ్రీడమ్‌కు చెందిన మిచెల్ ఓవెన్ 5 సిక్సర్లు బాదాడు. ఎంఐ న్యూయార్క్‌కు చెందిన అనుభవజ్ఞుడైన బ్యాట్స్‌మన్ కీరన్ పొలార్డ్, లాస్ ఏంజిల్స్ నైట్ రైడర్స్‌కు చెందిన ఉన్ముక్త్ చంద్, శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్‌కు చెందిన సంజయ్ కృష్ణమూర్తి తలా 5 సిక్సర్లు బాదారు. మొత్తం మీద, మేజర్ లీగ్ %టి%20 టోర్నమెంట్‌లో సిక్సర్ల వర్షం కురుస్తోంది, మరియు టోర్నమెంట్ ముగిసే సమయానికి సిక్సర్ల సంఖ్య వెయ్యి మార్కును దాటుతుందని అంచనా. 2025లో కొత్త చరిత్ర సృష్టిస్తుందో లేదో చూడాలి.

# భారత్, పాక్ మ్యాచ్‌కు లైన్ క్లియర్.. ఎప్పుడు, ఎక్కడంటే?

తొలిఅడుగు, ఈ ఏడాది వన్డే ప్రపంచ కప్‌లో భారత్, పాకిస్తాన్ తలపడనున్నాయి. తాజాగా ఇందుకు సంబంధించిన వేదిక, తేదీ వివరాలు వెల్లడయ్యాయి. సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభమయ్యే మహిళల ప్రపంచ కప్‌లో, భారత జట్టు బెంగళూరులోని ఎం చిన్నస్వామి స్టేడియంలో శ్రీలంకతో తలపడుతుంది. పాకిస్తాన్‌తో భారత్ హై ప్రొఫైల్ మ్యాచ్ తటస్థ వేదికలో జరుగుతుంది. ఈ రెండు జట్లు అక్టోబర్ 5న కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో తలపడనున్నాయి. బంగ్లాదేశ్‌తో మ్యాచ్ అక్టోబర్ 26న బెంగళూరులో జరుగుతాయి. డిఫెండింగ్ ఛాంపియన్స్ ఆస్ట్రేలియా అక్టోబర్ 1న ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో న్యూజిలాండ్‌తో తమ ప్రచారాన్ని ప్రారంభిస్తుంది. ఆ తర్వాత అక్టోబర్ 8న కొలంబోలో పాకిస్థాన్‌తో తలపడుతుంది. అక్టోబర్ 22న ఇండోర్‌లో ఆస్ట్రేలియా ఇంగ్లాండ్‌తో మ్యాచ్ జరుగుతుంది. ఇది మునుపటి ఎడిషన్ ఫైనల్‌కు తిరిగి జరిగే మ్యాచ్ అవుతుంది. మధ్య జరిగిన హైబ్రిడ్ ఒప్పందం ప్రకారం, పాకిస్తాన్ తన అన్ని మ్యాచ్‌లను కొలంబోలో ఆడుతుంది. పాకిస్తాన్ అక్టోబర్ 2న బంగ్లాదేశ్, అక్టోబర్ 15న ఇంగ్లాండ్, అక్టోబర్ 18న న్యూజిలాండ్, అక్టోబర్ 21న దక్షిణాఫ్రికా, అక్టోబర్ 24న శ్రీలంకతో తలపడుతుంది. ఇంగ్లాండ్ జట్టు ఇతర ప్రధాన మ్యాచ్‌లలో బెంగళూరులో (అక్టోబర్ 3) దక్షిణాఫ్రికాతో లీగ్ దశ మ్యాచ్, గౌహతిలోని %బూజాబూ% స్టేడియంలో శ్రీలంక (అక్టోబర్ 11), న్యూజిలాండ్ (అక్టోబర్ 26)తో మ్యాచ్‌లు జరుగుతాయి.



బంగ్లాదేశ్ తన ప్రచారాన్ని పాకిస్థాన్‌తో ప్రారంభిస్తుంది. దీనితో పాటు, విశాఖపట్నంలోని స్టేడియంలో మరో మూడు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. అదే సమయంలో కొలంబోలో (అక్టోబర్ 20) శ్రీలంకతో కూడా తలపడాలి. ఇంతలో, దక్షిణాఫ్రికా ఇండోర్‌లో న్యూజిలాండ్ (అక్టోబర్ 6), ఆస్ట్రేలియా (అక్టోబర్ 25)తో ఆడాలి. భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త సంబంధాల కారణంగా, పాకిస్తాన్ మ్యాచ్‌లు తటస్థ వేదికలో జరుగుతాయి. వాస్తవానికి, భారతదేశం తన ఛాంపియన్స్ ట్రోఫీ 2025 మ్యాచ్‌లను ఆతిథ్య దేశం పాకిస్తాన్‌లో కాకుండా దుబాయ్‌లో ఆడింది. పాకిస్తాన్‌లో పర్యటించడానికి భారతదేశం నిరాకరించింది. దీనికి ప్రతిస్పందనగా పాకిస్తాన్ సమీప భవిష్యత్తులో టోర్నమెంట్ కోసం భారతదేశానికి వెళ్లదని పీసీబీ తెలిపింది. ఈ టోర్నమెంట్‌లో 28 లీగ్ మ్యాచ్‌లు ఉంటాయి. ఆ తర్వాత మూడు నాకౌట్ మ్యాచ్‌లు బెంగళూరు, ఇండోర్, గౌహతి, విశాఖపట్నం, కొలంబోలో జరుగుతాయి. మొదటి సెమీ-ఫైనల్ అక్టోబర్ 29న గౌహతిలో జరుగుతుంది. అయితే, పాకిస్తాన్ సెమీ-ఫైనల్‌కు చేరుకుంటే, ఈ మ్యాచ్ గౌహతికి బదులుగా కొలంబోలో జరుగుతుంది. రెండవ సెమీ-ఫైనల్ అక్టోబర్ 30న బెంగళూరులో జరుగుతుంది. నవంబర్ 2న జరిగే ఫైనల్ బెంగళూరు లేదా కొలంబోలో జరుగుతుంది.

# సచిన్ టెండూల్కర్ ప్రత్యేక విజ్ఞప్తి..

తొలిఅడుగు, 2025: భారత్, ఇంగ్లాండ్ మధ్య 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జూన్ 20 నుండి ప్రారంభం కానుంది. ఇంగ్లాండ్‌లో జరగనున్న ఈ సిరీస్ కోసం టీం ఇండియా పూర్తి స్థాయిలో కసరత్తు చేస్తోంది. ఇంతలో, ఇండియా-ఇంగ్లాండ్ సిరీస్‌ను కొత్త పేరుతో తెరపైకి తీసుకురావడానికి బీసీసీఐ, ఈసీబీ సన్నాహాలు చేస్తున్నాయి. దీనిలో భాగంగా, ఇండో-ఇంగ్లాండ్ సిరీస్‌కు 'టెండూల్కర్-ఆండర్సన్ ట్రోఫీ' అని పేరు పెట్టాలని నిర్ణయించారు. గతంలో, ఇంగ్లాండ్‌లో జరగనున్న ఈ ఇండియా-ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌ను 'పటౌడీ ట్రోఫీ' అని పిలిచేవారు. పటౌడీ ట్రోఫీని మొదటిసారి 2007లో ఆడారు. భారత క్రికెట్ దిగ్గజాలు ఇఫ్తికార్ అలీ ఖాన్ పటౌడీ, మన్సూర్ అలీ ఖాన్ పటౌడీల గౌరవార్థం ఇండో-ఇంగ్లాండ్ సిరీస్ కోసం ట్రోఫీకి పటౌడీ అని పేరు పెట్టారు.



ఇండియా-ఇంగ్లాండ్ సిరీస్ కోసం పటౌడీ పేరును సచిన్ టెండూల్కర్, జేమ్స్ ఆండర్సన్ పేరును ఉంచాలని ఇప్పుడు నిర్ణయించింది. ఈ నిర్ణయం తర్వాత, సచిన్ టెండూల్కర్ దిగ్గజ క్రికెటర్ వారసత్వాన్ని కొనసాగించాలని కి ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం, సచిన్ టెండూల్కర్ బీసీసీఐ, ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు అధికారులతో మాట్లాడి, ఇండియా-ఇంగ్లాండ్ సిరీస్‌కు తన పేరు పెట్టవద్దని అభ్యర్థించారు. అలాగే, మునుపటి పటౌడీ ట్రోఫీని ఇండో-ఇంగ్లాండ్ సిరీస్‌లో కొనసాగించాలని కూడా ఆయన అభ్యర్థించారు. ఇదిలా ఉండగా, గతంలో బీసీసీఐ కార్యదర్శిగా, ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) అధ్యక్షుడిగా ఉన్న జై షాకు సచిన్ టెండూల్కర్ కూడా భారత్-ఇంగ్లాండ్ సిరీస్‌లో పటౌడీ వారసత్వాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై జే షా ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డుతో చర్చించారని, తదనుగుణంగా, ఇండో-ఇంగ్లాండ్ సిరీస్‌లో ఇచ్చే అవార్డుకు పటౌడీ పేరు పెట్టే అవకాశం ఉందని తెలిసింది. అంటే, ఇక్కడ టెండూల్కర్-ఆండర్సన్ ట్రోఫీతో పాటు, ఒక అవార్డుకు పటౌడీ పేరు పెట్టనున్నారు. ట్రోఫీ ఆవిష్కరణ వాయిదా.. భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగే టెస్ట్ సిరీస్ కోసం కొత్త ట్రోఫీని జూన్ 14న ఆవిష్కరించాల్సి ఉంది. అయితే, అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం తర్వాత ఈ కార్యక్రమం వాయిదా పడింది. ట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమం జూన్ 20కి ముందే జరిగే అవకాశం ఉంది.

# అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణం గెలిచిన యాజిక్



తొలిఅడుగు, ఢిల్లీ: ఈశాన్య రాష్ట్రమైన అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన భారత యువ అథ్లెట్ హిల్లాంగ్ యాజిక్ చరిత్ర సృష్టించింది. భూటాన్ వేదికగా జరిగిన దక్షిణాసియా బాడీ బిల్డింగ్ అండ్ ఫిజిక్ స్పోర్ట్స్ చాంపియన్‌షిప్‌లో 25 ఏండ్ల యాజిక్ స్వర్ణంతో పాటు రజతం సాధించింది. ఈ క్రమంలో ఆమె అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణం గెలిచిన తొలి అరుణాచల్ ప్రదేశ్ అథ్లెట్‌గా రికార్డులకెక్కింది. యాజిక్‌ను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఫెమా ఖండు, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రశంసల్లో ముంచెత్తారు.

# ఏఎఫ్‌సీ ఏషియన్ టోర్నీకి సౌమ్య

తొలిఅడుగు,ముంబై : ఏఎఫ్‌సీ మహిళల ఏషియన్ కప్ ఆస్ట్రేలియా 2026 క్వాలిఫయర్స్ టోర్నీకి భారత జట్టును ఎంపిక చేశారు. సోమవారం 24 మందితో ప్రకటించిన భారత జట్టులో తెలంగాణ యువ ఫుట్‌బాలర్ గుగులోతు సౌమ్య చోటు దక్కించుకుంది. ఇటీవలే ఏఐఎఫ్‌ఎఫ్ అత్యుత్తమ ఫుట్‌బాలర్ అవార్డు అందుకున్న సౌమ్య.. టీమ్‌ఇండియాకు కీలకంగా వ్యవహరించనుంది. ఫార్వర్డ్‌గా సౌమ్య సేవలను ఉపయోగించేందుకు భారత ఫుట్‌బాల్ జట్టు సిద్ధమైంది. క్రిస్పిన్ ఛెత్రీ చీఫ్ కోచ్‌గా వ్యవహరించనుండగా, ప్రియ, నివేత రామాదాస్ సహాయక కోచ్‌లుగా ఎంపికయ్యారు.

